# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 34 | మంగళవారం 04-02-2025 | పేజీలు : 12 | వెల-6




## ఫిబ్రవరి 13న డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ!

ఫ్రాన్స్ పర్యటన నుండి నేరుగా అమెరికా వెళ్లనున్న మోదీ

ఫిబ్రవరి 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు వాషింగ్టన్ డీసీలో ఉండనున్న మోదీ

కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, ఎన్నారైలతో సమావేశం కానున్న మోదీ




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నట్లు ఇంగ్లీష్ మీడియాలో వార్తలు వచ్చాయి. వాషింగ్టన్ డీసీలో ఈ భేటీ ఉండనుందని సమాచారం. అమెరికా పర్యటన సందర్భంగా మోదీకి ట్రంప్ విందు కూడా ఇచ్చే అవకాశముంది.

ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన ముగించుకొని ఈ నెల 12వ తేదీ సాయంత్రం వాషింగ్టన్ డీసీ చేరుకుంటారు. ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఆయన అమెరికా రాజధానిలోనే ఉంటారు. ఈ రెండు రోజుల పాటు అమెరికన్ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో, ఎన్నారైలతో ఆయన సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. 2లో



# యూపీ స్కూళ్లు మాయం

ప్రాథమికోన్నత పాఠశాల (యూపీఎస్)లు ఇక కనిపించవు. జాతీయ విద్యావిధానం-2020 అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల కారణంగా యూపీఎస్‌లు చాలావరకు కనుమరుగు కాబోతున్నాయి. హేతుబద్ధీకరణ పేరుతో ప్రభుత్వం ప్రతిపాదించిన పాఠశాలల్లో యుపీఎస్‌లకు స్థానం లేకుండాపోయింది. దీంతో గత కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న యూపీ స్కూళ్లు.. అయితే విలీనం, లేకుంటే అప్‌గ్రేడ్, కాకుంటే డౌన్‌గ్రేడ్ కానున్నాయి. ఎలా అన్నది విద్యార్థుల సంఖ్య ప్రకారం అధికారులు నిర?యం తీసుకోనున్నారు. నదులు, కొండలు తదితర ఇబ్బందికర పరిస్థితులు ఉన్నచోట్ల మాత్రమే యూపీఎస్‌లను కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. వివరాలు 2లో

విద్యా సంస్కరణలలో భాగంగా మార్పులు

హేతుబద్ధీకరణకు ప్రభుత్వం శ్రీకారం

విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిర్ణయం

62 యూపీఎస్‌లు పీఎస్‌లుగా డౌన్‌గ్రేడ్

48 పాఠశాలలు హైస్కూళ్లుగా ఉన్నతి

71 బడులపై వేలాడుతున్న కత్తి

## ప్రైవేటు పాఠశాలలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ సమావేశం

ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ

ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని వెల్లడి



ఏపీలోని ప్రైవేటు పాఠశాలలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తియ్యని కబురు చెప్పారు. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతామని వెల్లడించారు. ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, యాజమాన్యాలతో మంత్రి నారా లోకేశ్ నేడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పోటీ పడదాం... అందరం కలిసి విద్యావ్యవస్థను బలోపేతం చేద్దాం అని పిలుపునిచ్చారు. -మిగతా 2లో

## కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపిన ఫార్మర్స్ అసోసియేషన్!



ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీకి హాజరు కావడం లేదంటూ లీగల్ నోటీసులు

అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో వివరణ కోరాలని స్పీకర్‌కు విజ్ఞప్తి 2లో

నోటీసులు పంపిన 'ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ'

# ఏపీలో 73 రైల్వే స్టేషన్లకు కొత్త రూపు

ఏపీలో రూ.84,559 కోట్ల విలువైన రైల్వే పనులు జరుగుతున్నాయన్న కేంద్రమంత్రి

అందుకే బడ్జెట్ లో ఏపీ పేరు ప్రస్తావించలేదని వెల్లడి

ఏపీలో రైల్వే పనులకు సీఎం చంద్రబాబు విశేష సహకారం అందిస్తున్నారని కితాబు

2లో






# సీఎం ను కలిసిన సోనూ సూద్

అమరావతి వచ్చిన సోనూ సూద్

చంద్రబాబుతో మర్యాదపూర్వక భేటీ

4 అంబులెన్స్ లను విరాళంగా ఏపీ ప్రభుత్వానికి అందజేత

సోనూ సూద్ ను అభినందించిన చంద్రబాబు

ప్రముఖ సినీ నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సోనూ సూద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 4 అంబులెన్స్‌లను అందించారు. సచివాలయంలో మర్యాదపూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని... ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నటుడు సోనూ సూద్ కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు.

## పులివెందులకు ఉప ఎన్నిక వస్తుంది




పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ ఉన్నారని వెల్లడి 2లో

కానీ ఆయన అసెంబ్లీ సమావేశాలకు రావడంలేదని వివరణ

ఓ ఎమ్మెల్యే అనుమతి లేకుండా 60 రోజులు సభకు గైర్హాజరైతే అనర్హత వేటు పడుతుందని వెల్లడి

జగన్ ఈసారి అసెంబ్లీకి రాకపోతే అనర్హతకు గురవుతాడని వ్యాఖ్యలు

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర...

## ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం

ఎల్లుండి 70 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్

అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల కమిషన్

ఫిబ్రవరి 5న సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ప్రచురణపై నిషేధం -మిగతా 2లో




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఎల్లుండి (ఫిబ్రవరి 5) 70 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈరోజు సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగిసింది. అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ, అధికారం దక్కించుకోవాలని బీజేపీ, కాంగ్రెస్ హెూరాహెూరీగా ప్రచారం నిర్వహించాయి. బీజేపీ ఈ రోజు నగరంలో 22 రోడ్డు షోలు నిర్వహించింది.ఎల్లుండి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఉత్తరప్రదేశ్, తమిళనాడులోని ఒక్కో అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 5న ఎగ్జిట్ పోల్స్, ఇతర సర్వేలపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఈ మేరకు ఈసీ ఇప్పటికే నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి 5న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ప్రచురణపై నిషేధం విధించినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## యూపీ స్కూళ్లు మాయం

గతంలో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేకపోవడంతో వారు ప్రాథమిక స్థాయిలోనే చదువులకు స్వస్తి చెబుతుండేవారు. ఈనేపథ్యంలో 8వతరగతి వరకు విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులో ఉంచేందుకు యూపీ స్కూళ్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవస్థను సమూలంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇంటి దగ్గరలో బడి ఉంటే పిల్లలు అడుతూపాడుతూ వెళ్లి చదువుకుంటారు. అదే 6వ తరగతికే విద్యార్థులు కిలో మీటర్ల దూరం నడిచి వెళ్లి చదువుకోవాలంటే ఎంత కష్టమో పాలకులు ఆలోచించడం లేదు. ప్రభుత్వం తాజా సంస్కరణల ఫలితంగా జిల్లాలో 62 యూపీ స్కూళ్లు ప్రాథమిక పాఠశాలలుగా డౌన్ గ్రేడ్ కాబోతున్నాయి. మరో 71 యూపీఎస్‌లపై మూసివేత కత్తి వేలాడుతోంది. ఇంకో 48 బడులను హైస్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

**జిల్లాలో 181 యూపీ స్కూళ్లు** జిల్లాలో మొత్తం 181 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 17,648 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 1 నుంచి 5 తరగతుల విద్యార్థులు 9,877 మంది ఉండగా 6, 7, 8 తరగతుల్లో 7,771 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలల హేతుబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల మేరకు యూపీ స్కూళ్ల మనుగడకు ముప్పు పొంచి ఉంది. మొత్తంగా ఆ వ్యవస్థను లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో హైస్కూళ్లకు దూరంగా ఉన్న యూపీ స్కూళ్లలోని 6, 7, 8 తరగతుల విద్యార్థులను హైస్కూళ్లలో విలీనం చేసి యూపీఎస్‌లను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా కొనసాగించడానికి విద్యాశాఖ ఉన్నతా?ధికారులు మెమో ఇచ్చారు. అవి ఇప్పుడు యూపీ స్కూళ్ల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

**30మంది లోపు పిల్లలున్న స్కూళ్లు డౌన్‌గ్రేడ్** పాఠశాలల హేతుబద్ధీకరణకు ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల మేరకు 6, 7, 8 తరగతుల్లో 30మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న యూపీ స్కూళ్లను సమీపంలోని హైస్కూళ్లలో విలీనం చేస్తారు. తదుపరి ఆ బడులను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా డౌన్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ నిబంధనల ప్రకారం 30మందిలోపు పిల్లలు ఉన్న 62 యూపీ స్కూళ్లు మండల ప్రాథమిక పాఠశాలలుగా డౌన్‌గ్రేడ్ కాబోతున్నాయి. ఈ పాఠశాలలకు హైస్కూళ్లు దూరమైనా సరే విలీనం చేయాల్సిందే. అవసరమైతే విద్యార్థికి సంవత్సరానికి రూ.6వేలు ప్రయాణ భత్యం చెల్లిస్తామని అధికారులు చెప్తున్నారు. 30మందిలోపు పిల్లలు ఉన్న పాఠశాలల్లో కొన్నింటిలో ముగ్గురు, నలుగురు, పదిమంది లోపు సుమారు 10 యూపీ స్కూళ్లలో ఉన్నారు. ఈ పాఠశాలలు అనివార్యంగా డౌన్‌గ్రేడ్ కావా ల్సిందే.

**71 పాఠశాలలను మూసివేసే అవకాశం** 71 యూపీ స్కూళ్లపై మూసివేత కత్తివేలాడుతోంది. నిబంధనల ప్రకారం 6, 7, 8 తరగతుల్లో 31 నుంచి 59మంది వరకు 6, 7, 8 తరగతుల విద్యార్థులు పాఠశాలలకు సంబంధించి ప్రతి పాఠశాలను కేస్ స్టడీ చేసి తగు నిర?యం తీసుకోమన్నారు. ఈ పాఠశాలలకు సమీపంలో హైస్కూళ్లు ఉంటే ఇక్కడి యూపీ సెక్షన్ల విద్యార్థులను విలీనం చేయమన్నారు. అయితే యూపీఎస్‌కు హైస్కూలుకు మధ్య కుంటలు, వాగులు, వంకలు, జాతీయ రహదారులు తదితర అవరోధాలు ఉంటే ఈ పాఠశాలలను కొనసాగించమన్నారు. అదే జరిగితే ఈ పాఠశాలలకు స్కూలు అసిస్టెంట్లకు బదులుగా కేవలం ఇద్దరు సెకండరీ గ్రేడ్ టీచర్లను మాత్రమే కేటాయిస్తారు.

**60 మంది కంటే ఎక్కువ మంది ఉంటే అప్‌గ్రేడ్** 6, 7, 8 తరగతుల్లో 60మంది అంతకంటే ఎక్కువమంది విద్యార్థులు ఉన్న యూపీ స్కూళ్లను హైస్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేయమన్నారు. ఈ నిబంధనల ప్రకారం జిల్లాలో 48 యూపీ స్కూళ్లు అప్‌గ్రేడ్ కానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలకు 9వతరగతి వస్తుంది. గెజిటెడ్ హెచ్‌ఎం, పీడీ/పీఈటీ పోస్టులు మంజూరు చేస్తారు. చదువు చెప్పేందుకు ప్రతి సబ్జెక్టుకు స్కూలు అసిస్టెంటను నియమిస్తారు.

## ఫిబ్రవరి 13న డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ!

**మెక్సికోపై అమెరికా సుంకాల విధింపు వాయిదా** తమ దేశంపై సుంకాల విధింపును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేశారని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ తెలిపారు. ట్రంప్‌తో ఆమె ఫోన్ కాల్‌లో మాట్లాడారు. అనంతరం ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు. మెక్సికోతో పాటు కెనడా, చైనాలపై అధిక సుంకాలను విధిస్తామని ట్రంప్ పేర్కొనడం తెలిసిందే. తాజాగా, మెక్సికోపై మాత్రం సుంకాల విధింపును ట్రంప్ వాయిదా వేసినట్లు క్లాడియా తెలిపారు.

## కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపిన ఫార్మర్స్ అసోసియేషన్!

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఊహించని పరిణామం ఎదురైంది. ప్రతిపక్ష నేతగా ఉండి అసెంబ్లీకి హాజరుకావడం లేదంటూ, కాబట్టి ఆయనను ఆ పదవి నుంచి తొలగించాలని 'ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ' నేడు నోటీసులు పంపింది. శాసనసభలో ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యారని, అందువల్ల ఆయన శాసనసభ్యుడిగా కొనసాగే అర్హతను కూడా కోల్పోయారని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ పాల్ డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, లేదంటే ప్రతిపక్ష నేతగా ఆయనను తొలగించాలని ఆయన అన్నారు. కేసీఆర్‌కు సమన్లు జారీ చేసి అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో వివరణ కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసోసియేషన్ తరఫు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి... మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపించారు.

## పులివెందులకు ఉప ఎన్నిక వస్తుంది

ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పులివెందులకు ఉప ఎన్నిక వచ్చే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అది ఎలాగో ఆయన వివరించారు. ప్రస్తుతం పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ ఉన్నారని, ఆయన అసెంబ్లీ సమావేశాలకు రావడంలేదని వెల్లడించారు. ఓ ఎమ్మెల్యే ముందస్తు సెలవు కోరకుండా 60 రోజుల పాటు అసెంబ్లీకి రాకుండా ఉంటే... ఆ ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడుతుందని రఘురామ తెలిపారు. ఈసారి గనుక జగన్ అసెంబ్లీకి రాకపోతే పులివెందులకు ఉప ఎన్నిక రావడం తథ్యమని అన్నారు. అయితే, జగన్ అసెంబ్లీ సమావేశాలకు రావాలని, తన గళం వినిపించాలని మనసూర్తిగా కోరుకుంటున్నానని రఘురామ స్పష్టం చేశారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ రఘురామ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఏపీలో 73 రైల్వే స్టేషన్లకు కొత్త రూపు

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష?వ్ నేడు ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. పలు రాష్ట్రాల్లో రైల్వే పనులు జరుగుతున్న తీరును ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏపీ రైల్వే ప్రాజెక్టుల ప్రస్తావన తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.84,559 కోట్ల విలువైన రైల్వే పనులు ఇప్పటికే జరుగుతున్నాయని వెల్లడించారు. అందుకే బడ్జెట్ లో ప్రత్యేకంగా ఏపీ గురించి ప్రస్తావించలేదని వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో రైల్వేల అభివ ృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని తెలిపారు. యూపీఏ హయాంలో కేటాయించిన నిధుల కంటే 11 రెట్లు అధికంగా నిధులు కేటాయించామని చెప్పారు. ఇక, ఏపీలో 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తున్నామని వెల్లడించారు. ఆయా రైల్వే స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని తెలిపారు. మున్ముందు ఏపీకి మరిన్ని వందేభారత్ రైళ్లు కేటాయిస్తామని... ప్రస్తుతం ఏపీలోని 16 జిల్లాల మీదుగా 8 వందేభారత్ రైళ్లు తిరుగుతున్నాయని కేంద్రమంత్రి అశ్విని వైష?వ్ వివరించారు. అన్ని రైళ్లు గంటకు 110 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ఏపీలో అన్ని రైల్వే ట్రాక్ లు సిద్ధం చేస్తున్నామని... కొన్ని మార్గాల్లో గంటకు 130 నుంచి 160 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ట్రాక్ లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైల్వే పనులు సత్వరమే జరిగేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంపూర? సహకారం అందిస్తున్నారని కొనియాడారు.

## ప్రైవేటు పాఠశాలలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైంది. విద్యాశాఖ మంత్రిగా నాపై పవిత్ర బాధ్యత ఉంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాం. గత వైసీపీ ప్రభుత్వ అసమర్ధత వలన లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. కరిక్యులమ్ లో మార్పులు తీసుకురావడంతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టాం. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతే అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. పాఠశాల విద్యలో సంస్కరణలపై మేం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే ముందుకు వెళుతున్నాం. నేను ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. వైసీపీ పాలనలో గందరగోళంగా మారిన విద్యావ్యవస్థను ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తున్నాం. మేం చిత్తశుద్ధితో చేయాలనే తపనతో ఉన్నాం. విద్యా రంగంలో ప్రైవేటుకు, ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అందరం కలిసి విద్యా వ్యవస్థను బలోపేతం చేద్దాం. యువగళం పాదయాత్ర సమయంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం నా ద ృష్టికి వచ్చాయి. పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచుతాం. ప్రైవేటు స్కూల్స్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకుంటాం" అని చెప్పారు. ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి నారా లోకేశ్ ద ృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేటు పాఠశాలల గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలని కోరారు. క్యాంపస్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడంతో పాటు ఫైర్ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ ఎన్వోసీ, శానిటేషన్ సర్టిఫికెట్ మంజూరును సులభతరం చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్లకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడంతో పాటు అర్హత లేని ఉపాధ్యాయులకు డీఎల్ఈడీ చేయడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో రెండేళ్ల పాటు ప్రైవేటు స్కూల్ బస్సులు నిరుపయోగంగా ఉన్నాయని, వాటి కాలపరిమితి రెండేళ్లు పెంచాలని కోరారు. రాష్ట్రంలో తెలుగు మీడియం ప్రైవేటు పాఠశాలలు 150 వరకు ఉన్నాయని, వాటిని ఇంగ్లీషు మీడియంగా కన్వర్షన్ చేయాలని అభ్యర్థించారు "బడ్జెట్ స్కూల్స్ కు రుణ సదుపాయం కల్పించాలి. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలు అందజేయాలి. ప్రైవేటు స్కూల్స్ ను కేటగిరైజ్ చేసే అంశాలన్ని పరిశీలించాలని సూచించారు. ప్రేవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి క్రీడల్లో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలి. పదో తరగతిలో తిరిగి గ్రేడింగ్ సిస్టమ్ ను తీసుకురావాలి. ఓపెన్ స్కూల్స్ కు కూడా గుర్తింపు గడువును పదేళ్లకు పెంచాలి. ముంపు మండలాల్లో ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. స్కూల్ బస్సుల విషయంలో పన్నుల భారాన్ని తగ్గించాలి" అని కోరారు. ఆయా అంశాలను క్షుణ?ంగా అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వేపాడ చిరంజీవితో పాటు వివిధ ప్రైవేటు స్కూల్స్ అసిసోయేషన్ ప్రతినిధులు, పాఠశాలల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర...

ఫిబ్రవరి 5న పోలింగ్ ముగింపు సమయానికి ముందు 48 గంటల సమయంలో ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి వార్తలను గానీ, ఒపీనియన్ పోల్ వివరాలను గానీ, ఇతర పోల్ సర్వేల వివరాలను గానీ ప్రచురించడానికి, ప్రదర్శించడానికి వీల్లేదని ఈసీ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.

## చిన్నారి ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు:

### పైడాకుల అశోకన్న, యువ నేత శ్రీ ధనసరి సూర్యమన్న

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3 పల్లె వెలుగు

మంగపేట మండల తిమ్మంపేట గ్రామానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజు కుమారునీ నామకరణం చేసి మరియు ఉయ్యాలలో వేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి %ు% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క కుమారుడు యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ధనసరి సూర్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు అదేవిధంగా ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు పుల్లూరు తిరుపతి కుమార్తె ఓని అలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు అదేవిధంగా

రాజపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్ గారి వియ్యపురాలు గత కొద్ది రోజులు క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులవ్వగా వారి కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా

వాగొడ్డు గూడెం గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ %ు% కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చవళం వెంకటేశ్వర్లు అన్నగారు నరసింహారావు గుండెపోటుతో స్వర్గస్తులవ్వగా వారి స్వగ ృహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో... గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ సి ఐ మామిడి చెట్టు కోటి, మరియు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## పురపాలికల్లో కూటమి జెండా



సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో దాదాపు 93 శాతం స్థానాలను గెలుచుకున్న టీడీపీ కూటమి... తాజాగా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు మునిసిపాలిటీలు, నగర పాలక సంస్థల పదవులకు జరిగిన ఎన్నికల్లో అన్నింటినీ కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. వివిధ కారణాలతో ఖాళీ అయిన పదవులకు సోమవారం ఎన్నికలు నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మునిసిపల్ చైర్మన్ స్థానాన్ని టీడీపీ సొంతం చేసుకుంది. ఏలూరు కార్పొరేషన్‌లో రెండు డిప్యూటీ మేయర్ పదవులను, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పదవిని, నెల్లూరు డిప్యూటీ మేయర్ పదవిని, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలోని రెండు వైస్ చైర్మన్ పదవులను టీడీపీ దక్కించుకుంది. ఇక గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికల్లో ఆరు స్థానాల్లో తెలుగుదేశం ఐదు, జనసేన ఒకటి కైవసం చేసుకున్నాయి. కాగా తిరుపతి డిప్యూటీ మేయర్, కాకినాడ జిల్లా తుని మునిసిపల్ వైస్‌చైర్మన్ ఎన్నిక మంగళవారానికి వాయిదా పడ్డాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎన్నిక, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎన్నికను సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. పలు కారణాల వల్ల నిలిచిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను మంగళవారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఒక ప్రకటనలో తెలిపారు.

**ఏలూరులో అలవోకగా...** ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో రెండు డిప్యూటీ మేయర్ పదవులను టీడీపీ అలవోకగా కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్లుగా పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని శ్రీనివాసలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మునిసిపల్ కార్పొరేషన్‌లో 50 డివిజన్లు ఉండగా టీడీపీ అభ్యర్థులకు 32 మంది కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య మద్దతు పలికారు. 18 మంది వైసీపీ కార్పొరేటర్లు ఈ ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉన్నారు. నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పదవిని టీడీపీ దక్కించుకుంది. మునిసిపాలిటీలో 32 వార్డులు ఉండగా, టీడీపీ అభ్యర్థి పగడాల సత్యనారాయణకు 17 మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా మంత్రి కొలుసు పార్థసారథి మద్దతు పలికారు. దీంతో 18 మంది సభ్యుల బలంతో సత్యనారాయణ ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి పోటీ చేసిన నౌడు నాగ మల్లేశ్వరరావుకు 14 ఓట్లే లభించాయి. వైసీపీ నేతల రాజీనామా కారణంగా ఏర్పడిన ఈ ఖాళీలకు తాజాగా ఎన్నికలు నిర్వహించారు.

**నెల్లూరులో ఘనవిజయం** నెల్లూరు డిప్యూటీ మేయర్ పదవి టీడీపీ ఖాతాలో జమైంది. టీడీపీ అభ్యర్థి తహసీన్‌కు 41 మంది సభ్యులు చేతులెత్తి మద్దతు తెలపగా, వైసీపీ అభ్యర్థి కరిముల్లాకు 12 మంది మాత్రమే మద్దతు తెలిపారు. దీంతో తహసీన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్, ప్రిసైడింగ్ అధికారి కార్తీక్ ప్రకటించారు. ఆమెకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. తహసీన్‌ను మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి తదితరులు అభినందించారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలోని రెండు వైస్ చైర్మన్ పదవులను కూడా టీడీపీ కైవసం చేసుకుంది. టీడీపీ మద్దతుతో 8వ వార్డు కౌన్సిలర్ పఠాన్ నస్రీన్, 9వ వార్డు కౌన్సిలర్ ఎర్రటపల్లి శివకుమార్‌రెడ్డి గెలుపొందారు. వీరికి 15 మంది మద్దతు తెలపగా, వైసీపీ అభ్యర్థులు బిట్రగుంట ప్రమీలమ్మ, కందుకూరు యానాదిరెడ్డికి ఆరుగురు కౌన్సిలర్లు మద్దతు ఇచ్చారు.

**గుంటూరులో వైసీపీ కోటకు బీటలు** గుంటూరు నగర పాలక సంస్థలో వైసీపీ కోటకు బీటలు బారాయి. ఆ పార్టీకి చెందిన కార్పొరేటర్లు అధిక సంఖ్యలో కూటమిలో చేరారు. తాజాగా గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్‌కు జరిగిన ఎన్నికల్లో ఆరు స్థానాలను కూటమి పార్టీలు కైవసం చేసుకున్నాయి. తెలుగుదేశం ఐదు, జనసేన ఒకటి గెలుచుకున్నాయి. తెర వెనక కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ పావులు కదిపారు. గుంటూరు నగరానికి చెందిన ఎమ్మెల్యేలు మాధవి, రామాంజనేయులు, నసీర్ అహ్మద్ తదితరులు పార్టీ కార్పొరేటర్‌లను దగ్గరుండి నడిపించారు. ప్రస్తుత గుంటూరు మేయర్ మనోహర్ నాయుడుపై కూడా అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి నేతలు వ్యూహరచన చేస్తున్నారు. నగర పాలక సంస్థలో వైసీపీ పూర్తిగా బలాన్ని కోల్పోయింది. త్వరలో గుంటూరు మేయర్ పీఠం కూడా కూటమి వశం కానున్నట్టు తెలుస్తోంది.

**తునిలో రసాభాస** కాకినాడ జిల్లా తుని మునిసిపల్ వైస్‌చైర్మన్ ఎన్నిక ప్రక్రియ రసాభాసగా మారింది. అసంత ృప్త కౌన్సిలర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేస్తారన్న సమాచారంతో వైసీపీ నాయకులు క్యాంపు రాజకీయాలకు తెరదీశారు. సరిగ్గా ఎన్నిక సమయంలో మునిసిపల్ కార్యాలయం వద్ద వీరందరితో మునిసిపల్ చైర్మన్ ప్రత్యక్షమయ్యారు. టీడీపీ శ్రేణులు, దళిత సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. టీడీపీ, వైసీపీ నేతలు కౌన్సిల్ హాల్‌లోకి చొచ్చుకుని వచ్చారు. పరస్పరం నినాదాలు చేసుకోవడంతో కౌన్సిల్ హాల్ దద్దరిల్లింది. గంట పాటు కౌన్సిల్ హాల్‌లో ఇదే తీరు కొనసాగడంతో ఎన్నికల అధికారి పి.వేణుగోపాలస్వామి ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

## చీమల తిప్ప గ్రామంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ప్రత్యేక దృష్టి

నంద్యాల జిల్లా:- సంజామల మండలం ప్రతినిధి:- ఫిబ్రవరి 04 పల్లె వెలుగు

నంద్యాల జిల్లా, సంజామల మండలం, చీమల తిప్ప గ్రామాన్ని లిఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ బ ృందంతో పరిశీలించగా, గ్రామ ప్రజలు కనీస వసతులు లేక దయనీయమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు. రోడ్లు, ఇళ్లు, పబ్లిక్ టాయిలెట్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఆధార్ సమస్యలు, రేషన్ కార్డు సమస్యలు వంటి ప్రాథమిక అవసరాలు అందుబాటులో లేవు. మరింత తీవ్రమైన సమస్యగా, గ్రామంలో స్మశానం లేకపోవడం వల్ల, మరణించిన వారి అంత్యక్రియలు నిర్వహించడంలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడి పరిస్థితి ఎంతో బాధాకరం. కావున, ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము. ముఖ్యంగా, గ్రామానికి గుడిని, ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు, పబ్లిక్ టాయిలెట్లు వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ ఇంచార్జ్ డాక్టర్ ఎన్.ఎం.డి. ఫయాజ్, లీగల్ అడ్వైజర్ బాల హాజీ, ప్రేమ్ రాజ్, సత్యం సింగ్, ముషాహిద్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.





# మానసిక దివ్యాంగ బాలలకు నిత్యావసర కిట్ల పంపిణీ





## -శారీరక దివ్యాంగునికి చక్రాల కుర్చీ సహకారం

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 . పల్లె వెలుగు ):నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, సెయింట్ ఆన్స్ మానసిక దివ్యాంగుల కేంద్రంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో 70 మంది మానసిక దివ్యాంగ బాలలకు నిత్యావసర కిట్లు పంపిణీ చేయడం జరిగింది.నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యుడు మేడ చంద్రశేఖర్ సౌజన్యంతో రెండు కాళ్లు పనిచేయని శారీరక దివ్యాంగునికి అయిదు వేల రూపాయల విలువచేసే చక్రాల కుర్చీ అందజేయడం జరిగింది.నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ హరినాధ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిల్ల నాగరాజు, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు పాల్గొని దివ్యాంగ బాలలకు నిత్యావసర కిట్లు అందజేశారు.

ఈ సందఠరేగా అనేక సంవత్సరాలుగా దివ్యాంగుల సంక్షేమానికి సహకరిస్తున్న వైద్యులు హరినాధ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్ లను దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందఠగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం చేసే కార్యక్రమాలకు నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సభ్యులు నిరంతర సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. వైద్యులు హరినాద్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా దివ్యాంగుల సంక్షేమానికి తమ వంతు సహకారం అందజేస్తామని తెలిపారు.మానసిక దివ్యాంగ బాలల పాటలు ఆహుతలను అలరించాయి.ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ మానసిక దివ్యాంగుల కేంద్ర నిర్వాహకులు సిస్టర్ రీనా జోస్, సిస్టర్ జోసెఫ్ రాణి, సిస్టర్ స్వప్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భాగ్యోదయ హై స్కూల్ లో వసంత పంచమి వేడుకలు.

### శ్రీ సరస్వతీ దేవి విగ్రహ పూజ- అక్షరాభ్యాసం.

### చిన్నారులతో అక్షరాభ్యాసం లో పాల్గొన్న తల్లిదండ్రులు.



బేతంచెర్ల ఫిబ్రవరి 3 పల్లె వెలుగు శ్రీ సరస్వతీ దేవి అమ్మ వారి పుట్టిన రోజు వసంత పంచమిని పురస్కరించుకొని, బేతంచెర్ల పట్టణం నందుగల భాగ్యోదయ ఉన్నత పాఠశాలలో,స్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మి దేవి ఆధ్వర్యంలో సరస్వతీ మాత నిలయ మైన బాసర నుండి, సరస్వతీ మాత విగ్రహమును తీసుకొని వచ్చి, ఆ సరస్వతీ దేవి విగ్రహమునకు సోమవారం భాగ్యోదయ హై స్కూల్ లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 36 మంది చిన్నారులకు వారి తల్లిదండ్రులు,సరస్వతీ దేవి విగ్రహం ఎదుట కూర్చొని అక్షరాభ్యాస ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## సివిల్ సప్లై గోడౌన్ ఇన్చార్జి పై చర్యలు తీసుకోవాలి



పల్లె వెలుగు ఫిబ్రవరి 03 డోన్ ఆర్ డి ఓ కి స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్ రిపబ్లిక్ అండ్ పార్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిరంజీవి బిఎస్ఎఫ్ జిల్లా నాయకులు గుడ్ల సురేష్ లు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందఠరేగావిజయభాస్కర్ మాట్లాడుతూ డోన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ సివిల్ సప్లై గోడౌన్ నుండి వివిధ గ్రామీణ ప్రాంతాలు రేషన్ డీలర్లు ఐసిడిఎస్ అంగన్వాడి సెంటర్లకు మరియు ప్రభుత్వ వసతి గ ృహాలకు ఈ గోడౌన్ నుండి బియ్యం సరాఫరా అవుతున్నాయి. అయితే గోడౌన్ నుండి వచ్చే బియ్యం ప్యాకెట్లు ఒక ప్యాకెట్ కి 50 కేజీల బియ్యం ఉండాలి అయితే ఒక్కో ప్యాకెట్ కి నాలుగు నుండి ఐదు కేజీల వరకు తక్కువ ఉండటం వలన ఇట్లు డీలర్లు ఐసిడిఎస్ అధికారులు వసతి గ ృహ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గోడౌన్ ఇన్చార్జి ద ృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకపోవడం వలన పూర్తిగా హమాలీలే చెప్పినదే వేదవాక్కుగా వారు ఈ దందా కొనసాగిస్తున్నారు. కావున పేదలకు అందాల్సిన బియ్యాన్ని సరిగ్గా ఇవ్వకుండా తమ విధులను దుర్వినియోగం పరుస్తూ అందర్నీ ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి ఇన్చార్జిపై తక్షణమే విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా హమాలీలు కూడా పై తెలిపిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు వీరి పైన కూడా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఈ సందఠరేగా వారు హెచ్చరించారు.

## డోన్ లో వసంత పంచమి వేడుకలు



పల్లె వెలుగు ఫిబ్రవరి 03 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నేడు సరస్వతి మాత పుట్టిన రోజు సందఠరేగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ సందఠరేగా ఉపాధ్యాయుల, విద్యార్థుల సమక్షంలో సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల సమర్పించి సరస్వతీ దేవి శ్లోకమును తెలుగు ఉపాధ్యాయులు రాధ, భాను ప్రకాష్ రెడ్డి పలికించారు. రఘునాథ్ మాట్లాడుతూ సరస్వతి మాత గొప్పతనాన్ని తెలియజేసి, సరస్వతీ దేవి జా?నప్రసాదిని అన్నారు. మనం ఎంతో వివేకంతో విచక్షణతో జీవించాలని, ఎంత సంపాదించినా, విద్య తోనే వివేకం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని , తద్వారా లక్ష్య సాధనసులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, వెంకట లక్ష్మీ, శ్రీనివాసులు, అల్లిపీరా, ఎస్తేరమ్మ, లక్ష్మీ కాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధు సూధన్ రెడ్డి, విజయ కుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆది నారాయణ, సురేష్, రమేష్, దేవేంద్రప్ప, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# గిరినార్ పర్వత రహస్యాలు మహిమలు



మంత్రాలయం ఫిబ్రవరి 03 పల్లె వెలుగు (ప్రతినిధి)
గిరినార్ పర్వత%శీ% సుమారు 22 కోట్ల సంవత్సరాల పురాతనమైనదిగా చెప్తారు. సాయంత్రం పూట దత్తాత్రేయ స్వామి అక్కడ సమావేశం నిర్వహిస్తారన్న సమాచారం ఉంది. ఆపర్వతం మొత్తం ఔషధమొక్కలతో,గుహలతో నిండి ఉంది.

గిరినార్ ఇంకో లీల: ఇలా ఎందరో మహాత్ములున్నారు. కానీ అన్నీ లీలలు అత్యంత సహజంగా జరుగుతాయి. ఎక్కడా ప్రదర్శన ఉండదు. ఒక పోలీసుకి జరిగిన అదుతే లీల ఇది. ఒక బీదవ్యక్తి రోజూ గిరినార్ పర్వతం ఎక్కి అక్కడ మహాత్ములకూ సేవచేస్తూ ఉండేవారు. ఆమహాత్ములు చినిగిన గోనెపట్ట మీద కూర్చొని సమాధి స్థితిలో ఎక్కువగా ఉండేవారు. అబీద ఆతను కొద్దీ రోజులుగా సేవకి ఆలస్యంగా రావడంతో ఆమహాత్ములు కారణం అడిగారు. ఆబీద వ్యక్తి మీకు తెలిసిందే కదా. నాపరిస్థితి. ఇల్లు గడవడం కోసం, మోపెడు అప్పులు తీర్చడం కోసం ఈ మధ్య పని ఎక్కువగా చేస్తున్నాను అన్నాడు ఆమహాత్ములు వెంటనే తన చినిగి పోయిన గోనె సంచి క్రింద నుంచి ఒక 20 తులాల బంగారం హారం తీసి అమ్ముకొని అప్పులు తీర్చుకో అన్నారు. అతను ఆహారం అమ్మడానికి పోతే దుకాణం అతను స్థానిక డిఎస్పీకి ఫోన్ చేసి దుకాణానికి ఆయనను రప్పించగా,విచారణలో అతను గిరినార్ పర్వతం పైన తనకు ఇచ్చిన మహాత్ముల గురించి తెలియజేయగా,ఆ డిఎస్పీ మహాత్ముల దగ్గరకు వెళ్లి, 3రోజులు సేవచేసి,4వ రోజు ఈనగ గురించి ప్రశ్నించడానికి వెళ్లగా ఆ మహాత్ములు ఇతనిని ఎందుకు వచ్చావో తెలుసు అని దగ్గరకు రానివ్వలేదు. ఇలా స్వర? విద్యలు తెలిసిన మహాత్ములు అనేకం.

# ఆ ఆలయంలో అద్భుతం -బలి ఇచ్చిన మేకకు మళ్లీ ప్రాణం..



పల్లె వెలుగు ప్రతినిధి(మంత్రాలయం ఫిబ్రవరి03)
ఒకప్పటి కాలంలో కొన్ని ఆలయాల్లో జంతు బలులు జరుగుతుండేవి. అయితే ప్రస్తుతం అక్కడక్కడ కొన్ని ఆలయాల్లో మాత్రమే జంతుబలులు ఇస్తుంటారు. అలాగే గ్రామదేవతలకు, పొలిమేర దేవతలకు జంతు బలులు ఇస్తుంటారు. ఈ క్రమంలో ఓఅమ్మవారి ఆలయంలో కూడా మేకలను బలి ఇచ్చే సాంప్రదాయం ఉంది. కానీ అక్కడ జరిగే ఓఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అమ్మవారి ముందు బలి ఇచ్చిన మేక కొద్ది సేపటికే మళ్ళీ అది బతుకుతుందంటున్నారు అక్కడి పూజారులు. వింటుంటేనే వింతగా ఉంది కదా. ఇంతకీ ఈఆలయం ఎక్కడ ఉంది, ఆలయ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈఆలయం బీహార్ రాష్ట్రంలోని కైమూర్ జిల్లాలో పన్వర కొండ పై ఉంది. ఈ ఆలయంలో మాతా ముండేశ్వరి భవాని కొలువై ఉన్నారు. ఇక్కడి అమ్మవారు ఎప్పుడు కూడా రక్త త్యాగం కోరుకోదని చెబుతారు. అలాగే ఇక్కడ జంతువులను బలి ఇచ్చే విధానం కూడా కాస్త ప్రత్యేకంగా ఉంటుంది. మేకలను ఈఅమ్మవారి ముందు బలి ఇచ్చేందుకు కత్తిని అస్సలు వాడరు. అలా కాకుండా కొన్ని అక్షతలను అమ్మవారి ఆస్థానంలో వేసిన మరుక్షణం మేక వెంటనే చనిపోతుందని, మళ్లీ అక్షతలు పడగానే మేక సజీవంగా మారుతుందని చెబుతారు.

ఆ ఆలయం వివరాలు దుర్గా మార్కండేయ పురాణంలోని సప్తశతి విభాగంలో పేర్కొన్నారు. ఈగ్రంథం తెలిపిన పురాణాల ప్రకారం పూర్వం చండ్, ముండ్ అనే ఇద్దరు రాక్షసులు ఉండేవారట. ఈరాక్షసులు చేసే ఆగడాలు భవాని మాత ఈ ప్రదేశానికి వచ్చేలా చేశాయట. మాతా భవాని చండ్ని వధించి నప్పుడు ముండ్ అనే రాక్షసుఉ పన్వర కొండపై దాక్కున్నాడు. అయినా భవాని వదలకుండా వెతికి పట్టుకుని ముండున్ని వధించిందని పురాణం చెబుతుంది. ఆతర్వాత శాంతించిన అమ్మవారు అదే స్వరూపంలో అక్కడే కొలువు దీరిందని చెబుతారు. ఆ ఆలయంలోని అమ్మవారిని చూడగానే ప్రకాశవంతంగా ఉంటుందని ఎవరూ కూడా అమ్మవారి విగ్రహంపై ఎక్కువ సేపుద ృష్టి పెట్టలేరని చెబుతారు.ఏడాది పొడవునా ఈఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందుతారని చెబుతున్నారు పండితులు. భక్తుల కోరికలు నెరవేరిన వెంటనే అమ్మవారికి బలులు సమర్పించడానికి మళ్లీ ఆలయానికి వస్తుంటారట. అయితే ఇక్కడి అమ్మవారికి కోళ్లను కాకుండా మేకను బలి ఇచ్చే సంప్రదాయం ఉందని చెబుతున్నారు. కానీ బలి ఇచ్చిన మేక నుంచి ఒక్క రక్తపు చుక్క కూడా బయటికి రాదంట. అది ఎలా అంటే బలి ఇచ్చే మేకను అమ్మవారి ముందుకు తీసుకువచ్చి మంత్రం పఠించి పూజారి మేక పై అక్షతను విసురుతారు. ఆ అక్షతలు పడగానే మేక వెంటనే చలనం లేకుండా నేల పైపడి శ్వాస ఆగిపోతుందట. ఆ తర్వాత మిగతా పూజ కార్యక్రమాలను పూర్తి చేస్తారట. ఆ తర్వాత అమ్మవారి అక్షతలను మళ్లీ తీసుకుని మేకపై వేస్తారట. ఈసారి అక్షతల ప్రభావంతో మేక లేచి బయటకు పరుగులు తీస్తుందట. ఈసంప్రదాయాన్ని చూసేందుకు ప్రతిరోజూ వేలాది మంది భక్తులు ఈఆలయానికి వస్తుంటారట.

# ప్రకృతి వ్యవసాయ ఆహారపత్తులు ప్రదర్శన..

వెలుగోడు ఫిబ్రవరి 03 పల్లె వెలుగు
స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్రక ృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు కూరగాయల ప్రదర్శనను ఏవో పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలోని గుంతకందాల వేల్పనూరు గ్రామ రైతులు మరియు ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది రసాయనక ఎరువులు పురుగుల మం దులు వాడకుండా కేవలం ప్రక ృతి వ్యవ సాయ పద్ధతులతో సాగుచేసిన కూరగా యలు ఆకుకూరలు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వారితోపాటు ఇతర మండల స్థాయి అధికారులు హౌసింగ్ ఏఈ శ్రీని వాసులు ఈఓఆర్డి మురారి ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమల ఎంఈఓ బ్రహ్మం నాయక్ ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది క ృష? స్వామి, మహబూబ్ బాషా నాగేంద్ర హేమలత పాల్గొన్నారు.



## న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో ఘనంగా సరస్వతి పూజా



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 .పల్లె వెలుగు వసంత పంచమి సందఠరేగా నంద్యాల న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పుస్తకాలను సరస్వతి దేవి పాదాల చెంత ఉంచి, శ్రద్ధాసక్తులతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకుల సహకారంతో విద్యార్థిని, విద్యార్థులు సరస్వతి దేవి బొమ్మలను అందంగా, వైవిద్యంగా చిత్రీకరించారు. ఈ సందఠరేగా కళాశాల యాజమాన్యం అదుతేంగా సరస్వతీదేవి బొమ్మను చిత్రీకరించిన విద్యార్థినీలు ఎం మౌనిక మరియు సి సునందిత లను బహుమతులతో సత్కరించారు.

## ఏపి గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగ సంఘం కార్యదర్శి గా షేక్ రాహిల్ బాషా



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 . .పల్లె వెలుగు :నంద్యాల పట్టణంలోని మూలాన్ పేట వార్డు వెఠేరే నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా రాహిల్ ను నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు షేక్ రజాఖ్ ప్రకటించినట్లు తెలిపారు అనంతరం రాహిల్ మాట్లాడుతూ సచివాలయఉద్యోగుల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తామన్నారు వీరికి పలువురు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## కల్కి అవతార్ వధువు ఎవరు కల్కి వివాహం ఎప్పుడు జరుగుతుంది..?

మంత్రాలయం ఫిబ్రవరి03 .పల్లె వెలుగు కల్కి అవతార్ వధువు ఎవరు? కల్కి వివాహం ఎప్పుడు జరుగుతుంది?. కల్కి అవతార్ కు వధువు పద్మావతి అని పురాణాలు చెబుతున్నాయి. కొన్ని గ్రంథాలలో ఆమెను రమాదేవి అని కూడా పేర్కొన్నారు. హిందూపురాణాల ప్రకారం కల్కి అవతారం భవిష్యత్తులో కలియుగాంతం సమయానికి వచ్చే విష?వు యొక్క పది అవతారాలలో చివరది. ఈ అవతారంలో ఆయన శంభల గ్రామంలో జన్మించి అధర్మాన్ని నాశనం చేస్తారని చెప్పబడింది. పద్మావతిదేవి కల్కి మహావిష?వుకు సహచరిగా ఉంటుందని, వివాహం అనంతరం కల్కి అధర్మాన్ని నాశనం చేసి సత్యయుగాన్ని తీసుకువస్తారని పురాణాలు చెబుతున్నాయి.



# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష?

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 15 అర్జీలు

**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో వివిధ కాలనీలకు సంబంధించి ప్రజలు తెలుపుతున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 15 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ రాజశేఖర్, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**

1. ఏ.క్యాంపు లక్ష్మి గార్డేన్స్ నందు రహదారుల శుభ్రత, మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని స్థానికులు భాస్కర్ రెడ్డి, జయన్న, శంకర్ రెడ్డి తదితరులు విన్నవించారు.

2. మహాలక్ష్మి నగర్ మిలటరీ కాలనీ నందు ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు బాగా పెరిగిపోయాయని, దానిని పందులు ఆవాసంగా మార్చుకున్నాయని స్థానికులు జి.రాజేష్ ఫిర్యాదు చేశారు. 3. సంపత్ నగర్ నందు పూడికతీత పనులు, వీధి దీపాల మరమత్తులు, పార్కు అభివ ృద్ధి, పందులు, నీటి సమస్యలను పరిష్కరించాలని స్థానిక కాలనీ అసోసియేషన్



ప్రతినిధులు మల్లికార్జునరెడ్డి, వెంకటరమణ కోరారు. 4. 27వ వార్డు ఆదిత్య నగర్ నందు మురుగు కాలువ నిర్మించాలని రైతు సంఘం నాయకులు ఎస్.లక్ష్మి రెడ్డి విన్నవించారు. ఇదే సమస్యను 18వ వార్డు జోహరపురం, 27వ వెంకటాద్రి నగర్ వాసులు మహేష్, గౌస్ తెలిపారు 5. 34వ వార్డు నిర్మల్ నగర్ నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు ఎం.ఏ. బాబు, నర్సింహారావు, తదితరులు కోరారు. ఇదే సమస్యను ఎన్టీఆర్ నగర్ 10వ లైన్ వాసులు గౌస్ బాష, ఖాజా హుస్సేన్, జరీనా తదితరులు విన్నవించారు. 6. పందిపాడు శివారులోని ఇందిరమ్మ కాలనీ నందు రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాలు, ఇంటి పన్ను, మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు యూ.రాధిక, రవి, రామక ృష?, చంద్రశేఖర్ తదితరులు కోరారు.

# బైక్ ను ఢీ కొట్టిన బొలెరో వాహనం..



**వెలుగోడు ఫిబ్రవరి 03 పల్లె వెలుగు** వెలుగోడు బోయ రేవుల గ్రామాల మధ్య ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బోయ రేవుల గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మల్లికార్జున వెలుగోడు నుంచి భైరవులకు బైక్ పై వేస్తుండగా నంద్యాల నుంచి వెలుగోడు వైపు వస్తున్న బొలెరో వాహనం బైకును ఢీకొంది ఈ ప్రమాదంలో మల్లికార్జున కు తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో నంద్యాలకు తరలించారు

# శ్రీ అక్షర పాఠశాల లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**డోన్‌పల్లె వెలుగు ఫిబ్రవరి 03** పట్టణంలోని శ్రీ అక్షర పాఠశాలలో సోమవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు. సమస్త లోకానికి జ్ఞానాన్ని ప్రసాదించే విద్యా ప్రదాత వీణ వాణి సరస్వతి దేవి పుట్టినరోజు సందఠరేగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అయిన రామక ృష? మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యా దానం గొప్పదని విద్యా విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అక్షర స్కూల్ డైరెక్టర్ రఘురాం విద్యార్థులకు అక్షరాభ్యాసము చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం...

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 93 ఫిర్యాదులు.

**కర్నూలు పల్లె వెలుగు** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 3 లక్షలు తీసుకొని బెంగుళూరు కు చెందిన మనీషా జాబ్ కన్సల్టెన్సీ పేరుతో మోసం చేసిందని కర్నూలు, ఎన్ ఆర్ పేట కు చెందిన సమీర్ ఫిర్యాదు చేశారు.

2) నా కుమారుడు రాజు ప్రతి రోజు మద్యం సేవించి వచ్చి డబ్బులు ఇవ్వాలంటూ నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు , మద్దూర్ నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు.

3) హైదరాబాద్ లో గుడ్ క్రాప్ ఐటి సోల్యూషన్స్ ప్రవేట్ లిమిటెడ్ కు చెందిన చంద్రశేఖర్ నాయుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షల 60 వేలు తీసుకొని, 3 నెలల పాటు పని చేయించుకుని జీతాలు ఇవ్వకుండా, ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేశాడని కర్నూలు, పార్వతి నగర్ కు చెందిన కుర్వ ఆంజనేయులు, ఈశ్వర్ చందు ఫిర్యాదు చేశారు.

4) టెలి గ్రామ్ యాప్ లో వచ్చిన ట్రేడింగ్ లింక్ ను క్లిక్ చేసి చిన్న చిన్న మొత్తాలు డిపాజిట్ చేశాను , లాభాలు వస్తున్నాయనే నమ్మకంతో పెద్ద మొత్తాలలో డిపాజిట్ చేసినప్పుడు డబ్బులు తిరిగి రాలేదని రూ. 61,600 సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయానని రికవరీ చేయించాలని కర్నూలు , ఎల్. వెంకయ్య నగర్ కు చెందిన విశ్వకార్తీక్ ఫిర్యాదు చేశారు.

5) తెలియని వ్యక్తులు నా అన్న పై దాడి చేయడంతో పాటు ఇంటికి వచ్చి దురాషేలాడుతున్న వ్యక్తుల పై చర్యలు



తీసుకోవాలని కర్నూలు, ఎన్టీఆర్ బిల్డింగ్స్, రాములవారి వీధికి చెందిన భవాని ఫిర్యాదు చేశారు.

6) నా పొలం ప్రక్కన ఉన్న గఫూర్ అతని పొలంలోని ఎక్కువగా ఉన్న నీళ్ళను నా పొలంలోకి వదిలి పంట నష్టం చేస్తున్నాడని వ ృధా అవుతున్న నీళ్ళకు అడ్డు కట్ట వేయకుండా నా పై బెదిరింపులకు పాల్పడుతున్నాడని ప్యాలకుర్తి కి చెందిన ఖాజా బందే నవాజ్ ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధఠరేగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలపై వ్యాసరచన పోటీలు..

## ఆత్మకూరు ఆర్టీఓ మండ్ల.రాములు



**మర్రిపాడు ఫిబ్రవరి 03 పల్లె వెలుగు** మర్రిపాడు మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మకూరు ఆర్టీఓ మండ్ల.రాములు ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల అవగాహన కార్యక్రమం లో భాగంగా విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు ఆర్టీఓ మండ్ల.రాములు మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జూనియర్ కళాశాలలోని విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించి రెండు రోజుల వ్యవధి తరువాత వ్యాసరచన పోటీల యొక్క రిజల్ట్ ను ప్రధమ.. ద్వితీయ.. త ృతీయ వారీగా బహుమతులను ఎంపిక చేసి విద్యార్థులకు అందించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి. మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి



## జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు, పల్లె వెలుగు ....**పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఆదోని వద్ద 51, పత్తికొండ ఆర్డీఓ వద్ద 39, కర్నూలు ఆర్డీఓ వద్ద 34, ఆదోని ఆర్డీఓ వద్ద 29, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 24 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అదే విధంగా రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు రీఓపెన్ అయిన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 22ఎ గ్రీవెన్సులు జిల్లాలో సుమారు 326 ఓపెన్ అయ్యాయని, అందులో క ృష?గిరి తహశీల్దార్ వద్ద 76, గోనెగండ్ల తహశీల్దార్ వద్ద 68 ఎక్కువ శాతం ఓపెన్ అయ్యాయని పరిష్కారం అయ్యే సమస్యను ఎప్పటికపుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయడానికి ఆప్షన్ ఎనేబుల్ చేయడం జరిగిందని, కావున ఆడిట్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పత్తికొండ ఆర్డీఓ వద్ద 17, ఆదోని సబ్ కలెక్టర్



వద్ద 15, ఆర్డీఓ కర్నూలు వద్ద 10, డిఎస్ఓ వద్ద 2, ఎఓ కలెక్టరేట్, జిల్లా పురావస్తు అధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, డిఎస్పీ కర్నూలు, మున్సిపల్ కమీషనర్, వక్ా్ బోర్డు వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పు న పెండింగ్ లో వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం తథ్యం



## – ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు

**చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించటమే లక్ష్యం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు సోమవారం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక నిమిత్తం నియోజకవర్గంలోని మండల పార్టీల అధ్యక్షులు, కూటమి నాయకులు, ఎమ్మెల్సీ ఎన్నికలు బూత్ కన్వీనర్లు సహా పలువురు నాయకులతో ప్రత్యేక సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టిపాటి రామక ృష? ప్రసాద్ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్నికల కన్వీనర్లకు ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ , ఎన్నికల పర్యవేక్షకులు గొట్టిపాటి రామక ృష? ప్రసాద్ దిశా నిర్దేశం చేశారు ఈ సందఠరేగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ “నియోజకవర్గంలో నమోదైన దాదాపు 8 వేల గ్రాడ్యుయేట్ల ఓట్లలో ఏడు వేల పైగా ఓట్లు పోలింగ్ జరిగేలాగా ఓటర్లకు అవగాహన కల్పించడంతోపాటు, కూటమి అభ్యర్థి అయిన పేరాభత్తుల రాజశేఖరంకి తొలి ప్రాధాన్యత ఓటు వేసే లాగా దెందులూరు నియోజకవర్గంలో బూత్ స్థాయి లెవెల్ లో సైతం విస్త ృత ప్రచారం చేపట్టనున్నామని, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఎన్నిక తద్యం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..

నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు గొట్టిపాటి రామక ృష? ప్రసాద్ మాట్లాడుతూ “అతి స్వల్ప కాలంలోనే సమిష్టిగా క ృషిచేసి దాదాపు 8 వేల పైగా పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించిన ఘనత దెందులూరు నియోజకవర్గం లోని కూటమి నాయకులకు, కార్యకర్తలకు దక్కుతుందని, ఇది ఎంతో అభినందనీయమని అన్నారు. అదే విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అంతా మరోసారి సమిష్టిగా క ృషి చేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి దోహదపడేలా క ృషి చేయాలని కోరారు.



# గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల తనిఖీ

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు .** గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల లో ఆకస్మిక తనిఖీ చేసి నర్సింగ్ విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలు మరియు నర్సింగ్ భవనాల గురించి ఆరా తీశారు. అనంతరం నర్సింగ్ కళాశాల వారు కొన్ని సమస్యలు వివరించారు, అందులో సెక్యూరిటీ, ప్లబింగ్ వర్క్ మరియు ఎలక్ట్రికల్ వర్క్ తదితర సమస్యలు ఉన్నాయన్నారు, దానికి అనుకూలంగా స్పందిస్తూ నర్సింగ్ కళాశాలకు కావలసిన పనులను వెంటనే పూర్తి అయ్యేటట్లు చేస్తానని వారికి హామీ ఇచ్చినట్టు తెలిపారు. నర్సింగ్ కళాశాలకు కావలసిన ప్లంబింగ్ మరియు ఎలక్ట్రికల్ వర్క్ లను వెంటనే ప్రారంభం అయ్యేటట్టు చూడాలని హెల్త్ ఇన్స్పెక్టర్ కు ఆదేశించినట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో అందిస్తున్న డైట్ గురించి ఆరా తీశారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని డైట్ సిబ్బందికి ఆదేశించారు.పుల్లారెడ్డి స్వీట్స్ నందు ఉన్నటి వంటి సాలమ్మ సత్రం వసతి గ ృహాలను తనిఖీ చేసి అక్కడ ఉన్న సిబ్బందితో ఆరా తీశారు అనంతరం ఐపీ పేషంట్స్ కు వసతులు విషయంపై పేషెంట్లకు అవగాహన కల్పించాలని %ట్రూ=% ట్రస్ట్ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమానికి %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, నర్సింగ్ కళాశాల సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.






# బాల అకాడమీ పాఠశాలలో వైభవోపేతంగా వసంత పంచమి వేడుకలు

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో సోమవారము వసంత పంచమి మరియు అక్షరాభ్యాస కార్యక్రమములను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మణాచారి,కార్తీక్, ఫణీంద్ర పూజారులచేత మొదటిగా సరస్వతీ లక్ష్మీ గణపతి హెూమం కూడా చేయడము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత విచ్చేసి మాట్లాడుతూ సరస్వతీ దేవి జన్మదినమైన మాఘ శుద్ధ పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించడం వలన చిన్నారులకు సకల విద్యలు ప్రాప్తిస్తాయని మన నమ్మకం. మా బాల అకాడమీ పాఠశాలలో ప్రతి సంవత్సరము ఆనవాయితీగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నాము. భగవంతుని దీవెనలు మెండుగా అందాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఇటువంటి దీవెనకరమైన కార్యక్రమమును ఏర్పాటు చేసినందుకు పాఠశాల చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదములను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత పాఠశాల చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# 10వ తరగతి విద్యార్థులు ప్రజ్ఞా వికాసం” మోడల్ పరీక్షను జయప్రదం చేయండి




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 . పల్లె వెలుగు** నంద్యాల : పదవ తరగతి విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా ఈనెల 7వ తేదిన ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నా మోడల్ పరీక్షలో పాల్గొన్ని జయప్రదం చెయ్యాలని స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆర్.నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఇప్పటి నుండే మార్కులు, ర్యాంకులు, గ్రేడులు సంపాదించి, తమ భవిష్యత్తుకు బాటలు వేసుకునే అన్వేషణలో నిమగ్నమై, పరీక్షల్లో పేపరు ఎలా వస్తుందో.. అనే ఆలోచనలలో ఉన్నారు. విద్యార్థులలో ఈ భయాన్ని పోగొట్టి మనోధైర్యాన్ని నిలిపేందుకు ప్రముఖ విద్యావేత్త, క ృషా?, గుంటూరు గ్యాడ్యుయేట్ ఎం.ఎల్.సి. శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు గారి పర్యవేక్షణలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పరీక్ష “ప్రజ్ఞా వికాసం” 10వ తరగతి విద్యార్థులు ఉపయోగించుకుంటారని, మనసూర్తిగా ఆశిస్తున్నాము. ఈ పరీక్ష 10వ తరగతి సిలబస్ నుండి 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. ఈ పరీక్ష 1మార్కు ప్రశ్నాపద్ధతిలో ప్రశ్నలు, పత్రం ఉంటుంది. విద్యార్థులు ఈ ప్రజ్ఞావికాసం పరీక్షలలో పాల్గొని మంచి మార్కులకు నాంది కావాలని , ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నాం. పరీక్ష కొరుకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8500303143,7330929181. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజా, నాయుకులు కిషోర్, సందీప్, హర్ష, సైపులా తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”కార్యక్రమానికి 95 ఫిర్యాదులు





## -విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం
## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్

**నంద్యాల క్రైమ్. ఫిబ్రవరి 03 . పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల ఏడ్డిపిఓ మంద. జావళి ఆలోన్స్ పాల్గొన్నారు.





# కర్నూలు రేంజ్ డిఐజి ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ.



**కర్నూలు పల్లె వెలుగు** ..కర్నూలు జిల్లా నూతన ఎస్పీ గా భాద్యతలు స్వీకరించిన సంధర్బంగా విక్రాంత్ పాటిల్ ఐపియస్ కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ ని కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

# 6 న న్యాయశాఖ పై సమీక్ష

## -మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**అమరావతి . ఫిబ్రవరి 03 .పల్లె వెలుగు** :రాష్ట్రంలో న్యాయశాఖకు సంబంధించిన పాలనాపరమైన వివిధ అంశాలపై ఈనెల 6వ తేదీన సమీక్ష చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయంలోని న్యాయశాఖ పేషీ కార్యాలయంలో న్యాయ శాఖ కార్యదర్శి తో వివిధ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా కర్నూలులో ఏర్పాటు చేయబోయే హైకోర్టు బెంచి ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణ విషయం పై కూడా న్యాయశాఖ కార్యదర్శితో చర్చించడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో నెహ్రూ నగర్ గ్రామంలో శివాలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం




## - రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 పల్లె వెలుగు ):**నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ఆరోహణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరై, గ్రామ ప్రజలతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నెహ్రూ నగర్ నందు శివాలయం నిర్మాణాన్ని గ్రామస్తులందరు కలిసి నిర్మించడం శుభపరిణామని గ్రామ ప్రజల శ్రమదానంతో ఆలయ నిర్మాణం పూర్తయినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ శివాలయం భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని అందించడంతో పాటు గ్రామ అభివ ృద్ధికి ఒక కేంద్రంగా మారాలన్నారు . అలాగే నెహ్రూ నగర్ గ్రామం అభివ ృద్ధిలో ముందుకు సాగాలని, రహదారులు, తాగునీరు, విద్య, ఆరోగ్య పరంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం తరుపున క ృషి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , శివాలయం నిర్మాణ కమిటీ సభ్యులు, వేద పండితులు, గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాసం

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 . .పల్లె వెలుగు** :నంద్యాల పట్టణంలోని స్థానిక నడిగడలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినమైన వసంత పంచమిని పురస్కరించుకొని చిన్న పిల్లలకు చక్కని విద్యా బుద్ధులను కలిగించే సరస్వతి దేవిని పూలు,ధూప,దీప నైవేద్యాలతో పూజించు కొని ఆ సరస్వతి దేవి దీవెనలు పిల్లలందరిపై కలగాలని ముందుగా బీజాక్షరాలను పిల్లలచేత దిద్దించి ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా స్కూల్ కరస్పాండెంట్ హలిమ పర్ల మాట్లాడుతు పిల్లలందరు మంచి చదును అభ్యసించి మంచి విద్యాబుద్ధులతో భవిష్యత్తులో ఉన్నతమైన వారిగా సమాజానికి సేవ చేసె వారాలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మహెూత్సవ కార్యక్రమంలో స్థానిక శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం అర్చకులు గుండంపాటి వేణుగోపాల శర్మ సరస్వతి దేవి పూజ నిర్వహించి పిల్లలందరిచే ఓంకారము రాయిస్తూ అక్షరాభ్యాసం గావించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బ ృందము, పాల్గొన్నారు.



# ఒక్క విద్యార్థి కూడా డ్రాప్ అవుట్ కాకుండా చూడాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** తీర ప్రాంత గ్రామాల పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యాశాఖ అధికారులను, ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరికలు, పాఠశాలలు పునర్వ్యవస్థీకరణపై డీఈవో, నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు , యలమంచిలి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందఠరేగా తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను పునర్వ్యవస్థీకరణ చేయుటకు అనువుగా ఉన్న పాఠశాలలను గుర్తించేందుకు పిపిటి ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ లోభాగంగా ఒక్క విద్యార్థి కూడా డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని అధికారులును ఆదేశించారు. ముఖ్యంగా తీర ప్రాంతం గ్రామాలు పిల్లలు డ్రాప్ అవుట్స్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలకు చక్కటి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. పునర్వ్యవస్థీకరణపై విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థమయ్యే రీతిలో అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. ఒకరిద్దరూ ఉన్న పాఠశాలల కన్నా, ఎక్కువ మంది విద్యార్థులు కలిగిన పాఠశాలలో చదువుకోవడం ద్వారా ఒకరి నుండి ఒకరికి అనేక విషయములు తెలుసుకోవడానికి వీలవుతుందని, తద్వారా వారికి మంచి ఆలోచనలు, తెలివితేటలు కలుగుతాయి అన్నారు. ఈ విషయం ప్రతి విద్యార్థుల తల్లిదండ్రుతో ఒకటికి రెండుసార్లు మాట్లాడి అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి. ఎక్కువమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించాలని అన్నారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలను రాబట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, యలమంచిలి మండలాల ఎంఈఓ లు పి.పుష్పరాజ్యం, జి.జాన్ ప్రభాకర్, జి.వీరాస్వామి, ఎన్ వి ఎస్ జి శర్మ, డి.సుభకరరావు, కె.వెంకట రామక ృష? రాజు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. .

# వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ హుస్సేన్



**బనగానపల్లె ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** బనగానపల్లె నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడుగా షేక్ హుస్సేన్(అనిల్) మరియు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా పూజారి శ్రీనివాసులును వైయస్సార్ పార్టీ జిల్లా విభాగం నియమిం, తమ మీద నమ్మకంతో తమకు పదవులు అందించిన వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, నా పేర్లను సూచించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ నేపథ్యంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి కి శాలువా కప్పి,పూలమాలలతో సత్కరించారు. షేక్ హుస్సేన్ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడి గా నన్ను,నియోజకవర్గ వైయస్సార్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గా పూజారి శ్రీనివాసులు ను నియమించేందుకు తమ పేర్లను సూచించిన మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి కి ధన్యవాదములు తెలుపుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి.







### -మనమిత్ర ద్వారా పౌర సేవలు అందించండి
### -పిజిఆర్ఎస్ కు 198 దరఖాస్తులు
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 .పల్లె వెలుగు** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక ద ృష్టి సారించి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సేకరిస్తున్న సర్వే పగడ్బందీగా నిర్వహించి నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో 17 శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను జియో ట్యాగింగ్ చేసి ఫోటో అప్లోడ్ చేయడంతో పాటు సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే హౌస్ హెూల్డ్ డేటాను కూడా పక్కాగా జియో కోఆర్డినేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. మనమిత్ర వాట్సాప్ గ్రూపు ద్వారా 161 పౌర సేవలను అందించేందుకు సచివాలయం సిబ్బంది సమాయత్తం కావాలన్నారు. ప్రతి సెక్రటేరియట్ నుండి ఒక సర్వీస్ అన్న వాట్సాప్ ద్వారా అందించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అత్యున్నత సేవలు అందించేందుకు మన మిత్ర వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసిందని అధికారులందరూ సమర్థవంతంగా పనిచేస్తూ ముమ్మర సేవలను అందించాలన్నారు. అసంఘటిత కార్మికులను ఈ - శ్రామ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ నిమిత్తం 7 లక్షల లక్ష్యాన్ని కేటాయించిందని వచ్చే సోమవారం లోగా 2 లక్షల కార్మికులను నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ఈ ఆర్థిక సంవత్సరం 2,156 యూనిట్ల లక్ష్యాన్ని కేటాయించారని ఈమేరకు అర్హులైన వ్యక్తులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు.జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రెవెన్యూ, రీసర్వే కు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్న నేపథ్యంలో నిరీ?త కాల పరిమితిలోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.







# ఏకశిలా దేవస్థానాన్ని సందర్శించిన భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామి..



**వెలుగోడు ఫిబ్రవరి 03 పల్లె వెలుగు** దేవలాపురం గ్రామ శివారులో వెలిసిన శ్రీ శ్రీ ఏకశిలా అభయాంజనేయ స్వామి దేవస్థానాన్ని భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ కమలానంద భారతి స్వాముల వారు సందర్శించారు ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దేవభూమి దశావతారాలలో ఎనిమిది అవతారాలు శ్రీమన్నారాయణనుడు ఆంధ్రప్రదేశ్లో అవతరించాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏకశిలా దేవస్థానం వ్యవస్థాపకులు శివరాజ్ యోగి స్వామి మరియు భక్తులు పాల్గొన్నారు

# రథ సప్తమి సందర్భంగా తితిదే ఆధ్వర్యంలో సామూహిక సూర్య నమస్కారాలు

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**కర్నూలు. ఫిబ్రవరి 03 .పల్లె వెలుగు** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని క్రెడో పాఠశాల నందు మంగళవారం ఉదయం 8-00 గంటలకు సామూహిక సూర్య నమస్కార కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, పాఠశాల యాజమాన్యం టి. శ్రావ్యలక్ష్మీ, ఎస్.బి.కార్తిక్ కుమార్ తెలిపారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంతోపాటు విద్యార్థులలో జ్ఞాపకశక్తి, దేహం పటుత్వం కలుగుతుందని ఈ కార్యక్రమాలు తితిదే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 ..పల్లె వెలుగు** ):ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిఐఈఓ సునీత, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ స్పెషల్ ఆఫీసర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ లకు డిప్యూటీ తాసిల్దారులను కేటాయించాలని డిఆర్ఓ ను ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న 64 పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలని డిఎంఅండ్హెచ్ఓ ను ఆదేశించారు. సంబంధిత పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి 14,274 మంది జనరల్ విద్యార్థులు, 1418 ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 15,692 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ కు సంబంధించి 12,271 మంది జనరల్ విద్యార్థులు, 1129 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 13,400 విద్యార్థులు హాజరవుతున్నారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, తాగునీటి సరఫరా సౌకర్యాలు కల్పించడంతోపాటు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 5 నుండి 20 వ తేదీ వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చేందుకు నిరీ?త వ్యవధిలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపాలలో జిరాక్స్ మిషన్లను మూసి వేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.




# భార్యను చంపి బావిలో పడేసిన భర్త

**అన్నమయ్య జిల్లా చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3పల్లె వెలుగు**

బి.కొత్తకోట మండలంలో మహిళ హత్యకు గురైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు. బయప్పగారిపల్లి పంచాయతీ, పప్పిరెడ్డిగారిపల్లికి చెందిన పివి శేఖర్రెడ్డి భార్య కవిత(33) అంగళ్ళులోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తోంది. భార్యకు ఓ వ్యక్తి మెసేజ్ పెట్టడం చుసిన భర్త భార్యను తీరు మార్చుకోవాలని హెచ్చరించినట్లు తెలిసింది అయితే ఆమెలో మార్పు రాకపోవడంతో రాత్రి గొడవపడి కొట్టి చంపి స్థానికంగా ఉన్న వ్యవసాయ బావిలో పడేసినట్లు సమాచారం. మ ృతదేహాన్ని సోమవారం వెలికి తీయించిన పోలీసులు మ ృతురాలి భర్త పీవీ శేఖర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జీవన్ గంగానాద్ బాబు తెలిపారు



# ఓంకారేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** గోస్పాడు మండలం లోని నెహ్రూ నగర్ గ్రామంలో సోమవారం శ్రీ విల్లా విశాలక్షి సమేత శ్రీ ఓంకారేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు ఈ సందఠరేగా గ్రామస్తులు ఆలయ కమిటీ పెద్దలు ఆమెకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే ఓంకారేశ్వర విశాలాక్షి అమ్మవారులకు ప్రత్యేక పూజలునిర్వహించారు ఆలయ అర్చకులు ఆమెను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఏపి, తమిళనాడును కలుపుతూ కొత్తగా జాతీయ రహదారి

**చిత్తూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** కేంద్రంలో, రాష్ట్రంలో.. రెండుచోట్లా ఒకే ప్రభుత్వం ఉంటే అభివ ృద్ధి పరుగులు తీస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పదే పదే చెబుతుంటారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని అభివ ృద్ధిని ఉదహరిస్తుంటారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో, కేంద్రంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) ప్రభుత్వాలే ఉన్నాయి. అంతేకాకుండా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ లోక్ సభ సభ్యులు కీలకం కావడం కూడా రాష్ట్రానికి బాగా కలిసివస్తోంది. అభివ ృద్ధి పనులను మోడీ, బాబు పరుగులు తీయస్తున్నారు. రాష్ట్రంలోని రహదారులను జాతీయ రహదారులుగా మారుస్తూ ఇప్పటికే పలు నిర?యాలను తీసుకున్న కేంద్రం తాజాగా మరో నిర?యం తీసుకుంది. మొత్తంగా 84 కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్ ను, తమిళనాడును కలుపుతూ కొత్తగా జాతీయ రహదారిని నిర్మించబోతున్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పం మీదుగా తమిళ నాడు సరిహద్దు వరకు 42వ నెంబరు జాతీయ రహదారిని అభివ ృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. పలమనేరు నుంచి కుప్పం వరకు రెండు వరుసలుగా ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా మార్పు చేయబోతున్నారు. అలాగే కుప్పం నుంచి తమిళనాడు సరిహద్దు వరకు ఉన్న మరో 20 కిలోమీటర్ల మార్గాన్ని కూడా నాలుగు వరుసలుగా మారుస్తారు. మొత్తంగా పలమనేరు నుంచి 84 కిలోమీటర్ల మార్గాన్ని నాలుగు లైన్లుగా మారుస్తున్నారు. ఈ మార్గంలో ఐదు ప్రాంతాల్లో బైపాస్ రోడ్లు రానున్నాయి. మరోపక్క బెంగళూరు %--% చెన్నై జాతీయ రహదారి పనులు కూడా జరుగుతున్నాయి.



# గంపల శివ కుమార్ ను పరామర్శించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఏటూరు నాగారం మండల శాఖ అధ్యక్షులు గంపల శివకుమార్ సోదరుడు గంపల రవి ఇటీవల మ ృతిచెందగా ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఈరోజు గంపల శివ కుమార్ ను మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి మ ృతుని చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుంట ఏడుకొండలు, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, ఏటూరునాగారం మండల ప్రధాన కార్యదర్శి అల్లం చంటి యాదవ్ తదితరులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రెండు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.

# స్టాక్ పాయింట్ లో ఉన్న ఇసుక నిల్వలను సద్విని చేసుకోండి:

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 3,పల్లె వెలుగు**

జిల్లా ప్రజల అవసరాలకు స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉంచిన ఇసుక నిల్వలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు

జిల్లాలో ఇసుక రీచ్ లు అందుబాటులో లేనందున జిల్లాస్థాయి ఇసుక కమిటీ ప్రజల అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని తీపర్రు-2 ఇసుక రీచ్ నుండి ఇసుకను ఆచంట, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, తణుకు, నరసాపురం, ఉండి నియోజకవర్గ ప్రధాన కేంద్రాలకు ఇసుక తరలించి, స్టాక్ పాయింట్ ద్వారా అమ్మకాలు చేపట్టడానికి నిర?యించి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడం జరిగిందన్నారు.

ఏ ఆచంటలోలి మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.295/- లు చెల్లించి ఇసుకను పొందవచ్చు అని, ప్రస్తుతం 200 మెట్రిక్ టన్నులు స్టాక్ పాయింట్ నందు అందుబాటులో ఉందన్నారు. ఆచంట స్టాక్ పాయింట్ ను కే వి వి ఎస్ ఎన్ ఇన్రా^ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్వహిస్తున్నారని స్టాక్ పాయింట్ ఇంచార్జ్ లు సెల్ నెంబర్లు.. 95506 28544, 93918 11436 నందు సంప్రదించవచ్చన్నారు. ఓ ఏపాలకొల్లులోలి మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.320/- లు చెల్లించి ఇసుకను పొందవచ్చు అని, ప్రస్తుతం 220 మెట్రిక్ టన్నులు స్టాక్ పాయింట్ నందు అందుబాటులో ఉందన్నారు. పాలకొల్లు స్టాక్ పాయింట్ ను మైత్రి ఇన్రా^వారు నిర్వహిస్తున్నారని స్టాక్ పాయింట్ ఇంచార్జ్ లు సెల్ నెంబర్లు.. 99892 41197, 91771 15571 ల నందు సంప్రదించవచ్చన్నారు. ఏతాడేపల్లిగూడెంలోలి మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.300/- లు చెల్లించి ఇసుకను పొందవచ్చు అని, ప్రస్తుతం 100 మెట్రిక్ టన్నులు స్టాక్ పాయింట్ నందు అందుబాటులో ఉందన్నారు. తాడేపల్లిగూడెం స్టాక్ పాయింట్ ను శ్రీ దుర్గా కన్స్ట్రక్షన్స్ వారు నిర్వహిస్తున్నారని స్టాక్ పాయింట్ ఇంచార్జ్ లు సెల్ నెంబర్లు.. 63030 25769, 82472 30369 ల నందు సంప్రదించవచ్చన్నారు. ఏతణుకులో మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.215/- లు చెల్లించి ఇసుకను పొందవచ్చు అని, ప్రస్తుతం 20 మెట్రిక్ టన్నులు స్టాక్ పాయింట్ నందు అందుబాటులో ఉందన్నారు. తణుకు స్టాక్ పాయింట్ ను శ్రీ వర్ధన్ కన్స్ట్రక్షన్స్ వారు నిర్వహిస్తున్నారని స్టాక్ పాయింట్ ఇంచార్జ్ లు సెల్ నెంబర్లు.. 86888 18124, 93900 69686 ల నందు సంప్రదించవచ్చన్నారు. ఏనరసాపురంలోలి మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.370/- లు చెల్లించి ఇసుకను పొందవచ్చు అని, ప్రస్తుతం 160 మెట్రిక్ టన్నులు స్టాక్ పాయింట్ నందు అందుబాటులో ఉందన్నారు. నరసాపురం స్టాక్ పాయింట్ ను మైత్రి ఇన్రా^వారు నిర్వహిస్తున్నారని స్టాక్ పాయింట్ ఇంచార్జ్ లు సెల్ నెంబర్లు.. 88972 37839, 93467 12492 ల నందు సంప్రదించవచ్చన్నారు. ఏఉండిలోలి మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.440/- లు చెల్లించి ఇసుకను పొందవచ్చు అని, ప్రస్తుతం 200 మెట్రిక్ టన్నులు స్టాక్ పాయింట్ నందు అందుబాటులో ఉందన్నారు. ఉండి స్టాక్ పాయింట్ ను మైత్రి ఇన్రా^ వారు నిర్వహిస్తున్నారని స్టాక్ పాయింట్ ఇంచార్జ్ లు సెల్ నెంబర్లు.. 95152 30498, 94929 39276 ల నందు సంప్రదించవచ్చన్నారు. ఇసుక కావలసిన వినియోగదారులు తమ వివరాలను %యిఅఎ.ఖజూ.న్రఅజ.అఅ% వెబ్సైట్లో నమోదు చేసుకొని, రిజిస్ట్రేషన్ కాపీని ఇసుక నిల్వ కేంద్రం వద్ద చూపించి ఇసుకను పొందవచ్చని లేదా నేరుగా ఇసుక నిలువ కేంద్రానికి వెళ్లి ఆధార్ కార్డును చూపించి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు అన్నారు. అప్పుడు స్టాక్ పాయింట్ ఇంచార్జ్ డిజిటల్ పేమెంట్ చేయించుకుని ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

# నులి పురుగుల నివారణమాత్రలను మింగించండి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 .పల్లె వెలుగు** జాతీయ నులిపురుగుల దినోత్సవ సందరాన్నే పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజల్ మాత్రలను మింగించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా నులిపురుగుల నివారణ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. 1663 అంగన్వాడీ కేంద్రాలు, 1957 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజోల్ 400 గ్రాముల మాత్రలను మింగించాలని కలెక్టర్ సూచించారు. నులిపురుగుల వల్ల జీరా?శయంలో కలిగే అనారోగ్య సమస్యలు, ముఖ్యంగా ఆడపిల్లల్లో వచ్చే రక్తహీనత గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలలో వచ్చే రక్తహీనతకు ప్రధాన కారణం నులి పురుగులేనని వీటి నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నులిపురుగుల నివారణపై ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్, డిఎంహెచ్వో డా. వెంకటరమణ, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. కాంతారావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రెడో స్కూల్ లో 36వ జాతీయ రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

## ఎంవిఐ, కె రవీంద్ర కుమార్,



**కర్నూలు పల్లె వెలుగు** ..కర్నూలు జిల్లా కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామం క్రెడో స్కూల్లో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు 19వ రోజు కొనసాగుతున్నాయి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు నిర్వహించారు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవీంద్ర కుమార్, పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది, క్రెడో స్కూల్ లో రోడ్డు భద్రతపై క్విజ్ మరియు వ్యాస రచన కార్యక్రమాన్ని నిర్వహించరు. ఈ కార్యక్రమంలో స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్లు మరియు విద్యార్థులు విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. స్కూల్ పిల్లల బస్ డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి మరియు భద్రతను గూర్చి సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎంవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్ లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, విద్యార్థులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర? అవగాహన కల్పించరు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్ ఎం బి సుధాకర్ రెడ్డి. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోమ్ గార్డ్లు. క్రెడో స్కూల్ విద్యార్థులు, క్రెడో స్కూల్ యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# పజలు వలసలు -వెలవెల పోతున్న గ్రామాలు

## నిర్మానుషంగా పల్లెలు



**పాములపాడు, ఫిబ్రవరి 03.పల్లె వెలుగు** పాములపాడు మండలంలో 100 కుటుంబాలు పైగా పనిలేక.. పొట్ట కూటి కోసం పల్లె జనం పట్నం బాట పడుతున్నారు.. పదుల సంఖ్యలో ఊళ్లు.. వందల సంఖ్యలో కుటుంబాలు వలస వెళ్తున్నాయి.. ఫలితంగా పల్లెలు బోసిపోతున్నారు.. ఏ ఇంటిని చూసినా తాళాలు దర్శనమిస్తున్నార్ను.. కులవ ృత్తులు లేక చిరు వ్యాపారం చిన్నబోతోంది..పల్లెల్లో వ ృద్ధులు, చిన్నారులు మినహా ఎవరూ కనిపించడం లేదు..! దీనికి ప్రధాన కారణం.. 'ఉపాధి' లేకపోవడం, వర్షాభావ పరిస్థితులు ఉన్న ఊరులో పనులు చేసుకుందామంటే ఉపాధి పనుల్లేవు ,చేసేదేమీ లేక పిల్లాపాపలతో కలిసి మూటముర్లు సర్దుకుని ఇతర పట్టణాలకు వలసబాట పట్టారు. నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో ప్రతి గ్రామాలలో వలస చేపడుతున్నారు. కాలం కాలేదు.. కరువొచ్చింది.. చేసేందుకు చేతినిండా పనిలేదు.. పూట గడవడం.. పిల్లలను సాకడం భారమైంది.. బతుకుబండి నడిపించాలి.. దూరమైనా పని దొరికినకాడికే పోవాలంటూ పల్లె జనం పట్నంబాట పట్టారు.. వలసలు నివారించేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ప్రవేశపెట్టినా పనులు పూర్తిగా సాగడం లేదు.. ఇటు వర్షాలు లేక పంటలు పండలేదు.. సాగు భూములు బీళ్లుగా మారాయి.. గ్రామాల్లో చేయడానికి పనులు లేక రైతులు, గిరిజనులు, కూలీలు నగరాలకు బెలైల్లారు.. తాపీమేస్త్రీలు.. వంటమనుషులు, గుమస్తాలుగా చేరుతున్నారు.. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లడంతో పల్లెలు, పట్టణాలు బోసిపోతున్నాయి.

**240 కుటుంబాలు వలస :** నంద్యాల జిల్లాలో ప్రతి మండలంలో కుటుంబాలు వలసబాట పట్టారు. గ్రామంలో కూలీ లకు సరిపడా కూలీలు లేకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిం దని కూలీలు వాపోతున్నారు. గుంటూరులోని పత్తిపాడులో మిరప పంట తెంపేందుకు చిన్నపిల్లలతో సహా వలస వెళ్లారు. ఉపాధి పనులకు వెళ్లినా, సక్రమంగా వేతనాలు అందడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని కోరారు.



# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి..





**ఫిబ్రవరి10 వరకు నామినేషన్లు స్వీకరణ..**
**ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న కౌంటింగ్..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,3 పల్లె వెలుగు** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్నిరాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మంది రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై రాజకీయ పార్టీల ప్రతిని ధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరణ, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 4.00 గం. వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, మార్చి 3వ తేదీన కౌంటింగ్ ఉంటుం దన్నారు. మార్చి 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు, కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 440 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిలో 3,15,261 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అదే విధంగా ఈ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుం దన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు అందిన 8,501 క్లెయిమ్ లు అన్నింటిని పరిశీలించి ఫిబ్రవరి 5వతేదీ లోపు ఇఆర్ఓ నెట్ లో అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు. ఏలూరు డివిజన్ లో 8 మండలాల్లో 37 పోలింగ్ స్టేషన్లు, జంగారెడ్డిగూడెం డివిజన్ లో 10 మండలాల్లో 23 పోలింగ్ స్టేషన్లు, నూజివీడు డివిజన్ లో 2 మండలాల్లో 6 పోలింగ్ స్టేషన్లు ఉంటాయన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా నాటికి 440 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటికి అనుబంధంగా 16 పోలింగ్ స్టేషన్లను ప్రతిపాధించడం జరిగిందన్నారు. అదే విధంగా క ృషా?, గుంటూరు పట్టభద్రుల నియోజవర్గాలకు సంబంధించి గుంటూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. ఏలూరు జిల్లాకు సంబంధించి ఏఆర్ఓగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. ముక్కంటి వ్యవహరిస్తారన్నారు. ఏలూరు జిల్లాలో 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఇందుకు సంబంధించి ఏలూరు జిల్లాలో 16,077 మంది ఓటర్లు ఉండగా వారిలో 9858 మంది పురుషులు, 6218 మంది మహిళలు, ఒక ట్రాన్స్ జండర్ ఉన్నారన్నారు. ఇందుకు సంబంధించి 20 పోలింగ్ స్టేషన్లకు అధనంగా మరో పోలింగ్ కేంద్రాన్ని ప్రతిపాధించడం జరిగిందన్నారు. 57 క్లెయిమ్ లు స్వీకరించడం జరిగిందన్నారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి,జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, నెరుసు నెలరాజు(బిజెపి), ఎస్. అచ్యుత బాబు, యు. బాలానందం, (టిడిపి), ఎస్. సత్యనారాయణ(సిపిఐఎం), సిర్రా భరత్(బిఎస్పీ), ఎస్. కె. భాషా (ఆమ్ ఆద్మీ), ఎస్. ఆదిశేషు(సిపిఎం) తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి ఇంటి కళ నెరవేర్చడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు : సిపిఐ

## రంగనాయుడు,సిపిఐ జిల్లా కార్యదర్శి.

**నందికొట్కూరు ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తరపున పోరాడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామ్ మూర్తి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం స్వామి రెడ్డి భవన్ నుంచి ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల చొప్పున అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని వారు కోరారు. గతంలో పేదల కేటాయించిన ఇంటి నిర్మాణం కోసం అయ్యే ఖర్చు సరిపోదని పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాల కొరకు ఐదు లక్షలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పేదవారి ఇంటి కళ నెరవేరేవరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు.అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేస్తూ ఇళ్ల స్థలాల దరఖాస్తులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ, సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్, సిపిఐ జిల్లా నాయకులు ప్రసాద్ ,ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది, వినోద్, దినేష్ ఆయా కాలనీలా ప్రజలు పోచయ్య,కురువ మునెమ్మ, అనిఫాబి,రాజమ్మ రమ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు



# హలో మాదిగ-చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - ఎమ్మార్పీఎస్



**పాములపాడు ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** "హలో మాదిగ- చలో హైదరాబాద్" ఫిబ్రవరి-7వ తారీకున జరగబోయే పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగల ఉద్యమ నేత మాన్యశ్రీ మందకృష? మాదిగ ఆధ్వర్యంలో జరగబోయే లక్షల డప్పులు వేలగొంతుల కళ సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, ఇస్కాల,మిట్టకందాల, తదితర గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దక్కిపోగు.నాగరాజు, ప్రేమ రాజ్ ల ఆధ్వర్యంలో వాల్ పోస్టులు విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ప్రేమరాజు, డి.నాగరాజు లు మాట్లాడుతూ మాది కళా నైపుణ్యాన్ని ప్రదర్శించే సమయము ఆసన్నమైనదని అందులో భాగంగా హైదరాబాదులో లక్ష డప్పులు కార్యక్రమానికి పాములపాడు మండలంలోని, ప్రతి మాదిగ బిడ్డ డబ్బులతో హైదరాబాదు నడి బొడ్డులో మాదిగల సత్తా చూపించాలని హైదరాబాదులో మ్రొగే డప్పుల చప్పిడి ఢిల్లీ గడగడలాడాలని ప్రతి మాదిగ బిడ్డ జూలై 7వ తేదీ హైదరాబాదు చేరాలని పిలుపునివ్వడం జరిగింది. ఈకార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్య కర్తలు, పాల్గొన్నారు.





# మలబార్ గోల్డ్ స్కాలర్షిప్లను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 03 .పల్లె వెలుగు** ):నంద్యాలలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ కరిముల్లా అధ్యక్షతన జరిగిన మలబార్ గోల్డ్ స్కాలర్ షిప్ లా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మైనారిటీ వెలేరే ఆఫీసర్ సబిహ , నంద్యాల ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బి సునీత మరియు ఇమాముల సంఘం అధ్యక్షుడు అంజాద్ సిద్ధికి పాల్గొన్నారు .ఈ కార్యక్రమం ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మలబార్ ట్రస్ట్ వారు 21 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున స్కాలర్షిప్లు ఇవ్వడం జరిగిందని దాదాపు రెండు లక్షల రూపాయలు విద్యార్థులకు అందజేశారు ఇది చాలా హర్షించదగ్గ విషయం అన్నారు . విద్యార్థులకు కళాశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఫిరోజ్ హామీ ఇచ్చారు . అనంతరం విద్యార్థినులకు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది .. ఈ కార్యక్రమంలో ఎబినేజర్ , వేణు , నాగేశ్వరరావు , రవి , గోవిందు నాయుడు తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేస్తే ఉజ్వల భవిష్యత్తు





**కొత్తపల్లి:పల్లె వెలుగు** రాష్ట్రంలో ఏకైక సరస్వతి క్షేత్రంగా వీరాజిల్లుతున్న కొలనుభారతి క్షేత్రంలో వెలసిన అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తే ఉజ్వల భవిష్యత్తు వరిస్తుందని పాణ్యం జెడ్పీటీసీ సరళమ్మ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ రెడ్డి కొండజూటూరు సర్పంచు సుచిత్ రెడ్డిలు అన్నారు. సోమవారం వసంతపంచమి సందరరేగా కొలనుభారతి క్షేత్రాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుపుకొన్నారు. అదేవిధంగా కొండజూటూరు సర్పంచు సుచిత్ రెడ్డి కుమారుడికి అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం సప్తశివాలయాలలో ప్రత్యేక పూజలు జరుపుకొన్నారు.

# పీఎం లంక ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించిన బీజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం చీప్ బ్యూరో ఫిబ్రవరి 3.పల్లె వెలుగు** పీఎం లంక వద్ద సముద్రం కోత నిరోధానికి డిలైట్ కంపెనీ ప్రాజెక్టు పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. సోమవారం భీమవరం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి న్యూఢిల్లీలోని డిలైట్ ప్రతినిధులతో వర్చువల్ గా సమావేశమై పీఎం లంక ప్రాజెక్టుపై సమీక్షించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పీఎం లంక వద్ద సముద్రపు కోత గురికావడంతో దానికి అడ్డుకట్ట వేసే ప్రాజెక్టుకు డిలైట్ కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అడ్డుకట్ట వాల్ నిర్మాణానికి ఇప్పటికే అలైన్మెంట్ రూపొందించి, నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దశలో స్థానిక రైతులు ఈ విషయమై అభ్యంతరాలను తెలియజేయడం, అలైన్మెంట్ ను మార్చవలసిందిగా కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ డిలైట్ ప్రతినిధులతో మాట్లాడుతూ అలైన్మెంట్ విషయమై నరసాపురం ఆర్డిఓ రైతులతో మాట్లాడి ఒక పరిష్కార మార్గాన్ని వారికి తెలిపి ఒప్పించడం జరిగిందని, గతంలో ప్రతిపాదించిన అలైన్మెంట్ ను ఆమోదిస్తున్నానని, దీని ప్రకారమే సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్ట్ పనులను ప్రారంభించి పూర్తిచేయాలని డిలైట్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ కోరడం జరిగింది. ఆర్డిఓ ప్రతిపాదనలను డిలైట్ కంపెనీ ప్రతినిధులు అంగీకరిస్తూ, ప్రాజెక్టు నిర్మాణానికి ఆమోదం తెలియజేయడం జరిగింది.

వర్చువల్ సమావేశంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం ఇరిగేషన్ డిఈ సిహెచ్ వివిఎస్ సత్యనారాయణ, నరసాపురం తహసిల్దార్ పాల్గొన్నారు.

# గిరిజనులకు నిత్యవసర సరుకుల పంపిణీ





**కొత్తపల్లి : పల్లె వెలుగు** మండలంలోని అన్ని గిరిజన గూడెలలోని గిరిజనులకు నిత్యవసర సరుకులను ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో ఆర్డీటీ టీమ్ లిడర్ వేమయ్య అధ్యక్షత సోమవారం మండల కేంద్రంలోని భ్రమరంబ చెంచుగూడెంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ ఉమారాణి పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికోసం రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఎంతోగానో తోడ్పాటు నిస్తుందన్నారు. ఈ సంస్థ గిరిజనులకు ప్రభుత్వంతో కలసి గృహాల నిర్మాణాలు, గిరిజనులకు అవసరమైన సౌకర్యాలన్నింటిని కల్పిస్తుందన్నారు. అందులో భాగంగా మండలంలోని జానాలగూడెం, బలపాల తిప్ప, సిద్ధేశ్వరం, ఎర్రమఠం, ముసలిమడుగు, గుమ్మడాపురం, శివపురం, కొత్తపల్లి, పాలెంచెరువు గూడెలలోని గిరిజన వికలాంగులు 48 మందికి నిత్యావసర సరుకులైన బియ్యం, రాగులు, గోధుమలు, కందిబ్యాల్లు, అయిల్ పాకెట్లు పంపిణీ చేశామన్నారు. ఇదేవిధంగా వారికి ఆరు నెలలకు ఒకసారి పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీటీ సంస్థ సీఓలు సుంకప్ప, పాల్లు పాల్గొన్నారు.

# పారుమంచాల లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఏవో





**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** మండల కేంద్రమైన పారుమంచాలలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏవో కృషా?రెడ్డి సోమారం ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు ధరలు రాకపోవడంతో దళారులను నమ్మి పంటను వారికి అమ్ముకోవడంతో మధ్య దళారులు ఐపీలు పెట్టి రైతులను నష్టపుచ్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారికి మద్దతు ధరను కల్పిస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రైతు లు పండించిన పంటలను అమ్ముకునేందుకు మార్క్ పెట్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలో క్వింటాలు 7550 ప్రకారం నాపేడ్ కొనుగోలు కేంద్రంలో పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు సూచించారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు పండించిన కంది పంటను 40 క్వింటాళ్లు ఒక రైతు అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు. దళారులకు పంటలను అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవలసినదిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 80 బన్నూరు సొసైటీ సీఈవో చంద్రశేఖర్ గౌడ్, సొసైటీ సిబ్బంది కే శివ మోహన్ హరిప్రసాద్ మహేష్ అనిల్ గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## ఏఐ సి సి టి యు మహాసభల కరపత్రాలు విడుదల.



**నందికొట్కూరు ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ 11వ జాతీయ మహాసభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో ఏ ఐ సి సి టి యు మహాసభల కరపత్రాల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మహాసభ జిల్లా నాయకుడు చెర్కుచర్ల సోగ రాజు సుధాకర్, ఐసా జిల్లా కార్యదర్శి స్వామి దాస్ నాగార్జున లతో కలిసి సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు 11వ జాతీయ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి మోడీ పాలనలో కార్మిక వర్గంపై దోపిడీ అణిచివేత తార స్థాయికి చేరుకుందని ఆరోపించారు. వికసిత్ భారత్ పేరుతో ప్రధాని మోడీ అడ్డు అదుపు లేకుండా ప్రజల ఆస్తులను కార్పొరేటర్లకు దారధత్తం చేస్తూ దేశ మొత్తాన్ని ఆదాని అంబానీ లకు కట్టబెట్టారని విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోర్డు ల వలన పారిశ్రామిక సంబంధాలు యజమాని బానిస సంబంధాలుగా మారిపోయాయని తక్షణమే నాలుగు లేబర్ కోర్డు ల ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బి రామకృష? , ఈ భాస్కర్ గౌడ్, షేక్షావలి, మహబూబ్ బాషా, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు ఎస్ బి బి, బి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## డప్పుల దరువుతో ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం.. తరలిరండి.

### కె.వి రమణ మాదిగ.

### ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమన్వయకర్త.



**నందికొట్కూరు ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** ఫిబ్రవరి 7వ తేదీన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష? మాదిగ నేతృత్వంలో హైదరాబాద్ నగరంలో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుకల సాంస్కృతిక కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డ డప్పుల తో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమన్వయకర్త కె.వి రమణ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మిడుతూరు మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బ్యాండ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లక్ష డప్పులు.. వేయి గొంతుకల చలో హైదరాబాద్ కార్యక్రమం పై ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నియోజవర్గ సమన్వయకర్త కె.వి రమణ మాదిగ, జిల్లా నాయకులు ప్రేమ్ రాజు మాదిగ లు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కెవి రమణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు న్యాయస్థానం తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. నిర్లక్ష్యం వహించే ప్రభుత్వాలపై వర్గీకరణ అమలు చేయాలను కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష? మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని హైదరాబాద్ మహానగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మాదిగ బిడ్డ గ్రామ గ్రామం నుండి డప్పులు తీసుకొని చలో హైదరాబాద్ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నందికొట్కూరు పట్టణ ప్రచార కార్యదర్శి రాము మాదిగ, విపనగండ్ల గ్రామ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు శేషన్న శేఖర్, భాస్కర్, మహేంద్ర, చౌదరి, నాగేంద్ర మరియు సంఘ పెద్దలు పాల్గొన్నారు.




## కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మిట్టకందాల, వాడాల గ్రామ సర్పంచలు-:





**పాములపాడు ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** నాఫేడ్ మార్క్ ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు చేసే కేంద్రాలను మన వూరి నేస్తాలు ఎఫ్ పి ఓ తరుపున పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ, మరియు వానాల గ్రామములో గ్రామ సర్పంచ్ ఎం.లత లు ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా మన ఊరి నేస్తాలు ఎఫ్ పిఓ ఛైర్మెన్, డైరెక్టర్లు మరియు మార్కొడే అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 7550/- రూపాల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందనీ, రైతులు రైతు భరోసా కేంద్రములో రిజిస్టర్ చేసుకున్న వారి కందులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో మన ఊరి నేస్తాలు ఎఫ్ పీవో చైర్మన్ శివపుల్లారెడ్డి, డైరెక్టర్లు కల్యాణి,బి.మహేష్ జె.బాలు నాయక్, నరసింహుడు గౌడు వెంకటరముడు, శ్రీనివాసులు, చంద్రకళ, వాడాల గ్రామ ఉపసర్పంచ్ గడ్డం.కృషా?రెడ్డి, టిడిపి నాయకులు వెంకటరమణ చింతల కుమారస్వామి, మరియు గ్రామ సర్పంచ్ లు, రైతు భరోసా కేంద్రాల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకల్లో డ్రోన్ కెమెరాతో నిఘా : ఎస్సై కేశవ



**కొత్తపల్లి: పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐ పీ ఎస్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డి ఎస్ పి రామాంజి నాయక్ మరియు రూరల్ సి ఐ సురేష్ కుమార్ రెడ్డి సూచనలతో సోమవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శివపురం గ్రామం నల్లమల్ల అడవి ప్రాంతంలో విరజిల్లుతున్న కొలనుబారతి దేవస్థానం నందు జరుగుతున్న



రెండవ రోజు వసంత పంచమి వేడుకల్లో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆత్మకూరు డివిజన్ డ్రోన్ టీం ద్వారా నిఘా ఉంచామని ఎస్సై కేశవ్ అన్నారు భక్తులకు వాహనాలు నిలుపుకునే స్థలంలో ఇబ్బందులు కలగకుండా, రోడ్డు మార్గంలో, ట్రాఫిక్ నిబంధన,దేవస్థానం ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాల, వైద్య అవసరాల పై ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఎస్సై కేశవ అన్నారు

**ప్రశాంతంగా జీవనం సాగించాలి** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగించాలని ఎస్ఐ.ఎం.కేశవ సూచించారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని ఎం.లింగాపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఎప్పుడు ప్రశాంతంగా ఉంటాయని అటువంటి గ్రామాల్లో అల్లర్లు, గొడవలు, ఘర్షణలు, అసాంఘీక కార్యకలపాలు జరగకుండా ఉండాలని సూచించారు. ప్రజలు అన్నదమ్ములవలే కలిసిమెలసి ఉండాలని చెప్పారు. అదేవిధంగా బాల్యవివాహలవల్ల కలిగే నష్టాలు, రోడ్డు నియమాలు పాటించుట, రోడ్డుప్రమాదాల వల్ల జరిగే అనార్థాలు, డ్రగ్స్ తీసుకోవడం వల్ల నష్టాలు, ఓటీపీ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు..



## ప్రతి ఉద్యోగి సర్వేలలో సమర్ధ వంతంగా సర్వేలు చేయాలి



**బేతంచెర్ల ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో భాగంగా కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతము చేస్తున్నటువంటి ఎంఎస్ఎంఈ, మిస్సింగ్ సిటిజన్, జియో టాగింగ్, చైల్డ్ ఆధార్, ఎన్పీసీఐ సర్వేలలో ప్రతి ఉద్యోగి సర్వేలను సమర్ధవంతంగా చేయాలని, అందుకు వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సకాలంలో పూర్తి చేయాలని, సర్వేలో ఖచ్చితత్వం ఉండాలని తెలియజేయడం జరిగింది.. అదే విధంగా బాల్య వివాహాల నిర్మూలనలో కూడా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.



## గ్రామ సచివాలయమును తనిఖీ చేసిన.... ఎంపీడీవో



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** మండల పరిధిలోని మండ్లేము గ్రామ సచివాలయం-2 సోమవారం ఎంపీడీవో గోపికృష? ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఎంపీడీవో డి .గోపికృష? సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ అందరూ టైంకి రావాలని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. జి ఎస్ డబ్ల్యూ ఎస్ సర్వేల ప్రగతిని పరిశీలించి సచివాలయ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. సచివాల సిబ్బంది యొక్క హాజరు వివరాలు మరియు వివిధ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. సచివాలయ వ్యవస్థ ద్వారా జరుగుతున్న సేవలు, బయోమెట్రిక్ అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్, స్పందన అర్జీలపై జాగ్రత్తగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సుబ్బారెడ్డి ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు సమాచారాన్ని అడిగి తెలుసుకునే అధికారమే సమాచార హక్కు.

### కమిషనర్ ఎస్ బేబీ.




**నందికొట్కూరు ఫిబ్రవరి 3 పల్లె వెలుగు** ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకునే అధికారమే సమాచార హక్కు అని, సామాన్యుడికి ఏ ఆఫీస్ కి వెళ్ళిన పని చేయించుకోవడం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 2005 అక్టోబర్ 12వ తేదీన అమలులోకి తెచ్చిందని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని వడ్డేపేటలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ రంగస్వామి, మున్సిపాలిటీ మేనేజర్, మరియు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం. ఫిబ్రవరి 03 .పల్లె వెలుగు** శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా సోమవారం నవలాస్య కళానిలయం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సోమవారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, శివాష్టకం, నమశ్శివాయతే, శివతాండవం, భో...శంభో, అయిగిరినందిని తదితర అష్టకాలకు, గీతాలకు ఆద్య, దక్షిత, జాగృతి, దివ్య, దక్షిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల



పరిరక్షణలో భాగంగా 8 నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.



# శ్రీశైలం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సమీక్ష





శ్రీశైలం. ఫిబ్రవరి 03 . పల్లె వెలుగు ):శ్రీశైలం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందరరేగా దేవదాయశాఖ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్గా నియమితులైన దేవదాయశాఖ జాయింట్ కమీషనర్ శ్రీఎస్. ఎస్. చంద్రశేఖర ఆజాద్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావుతో కలిసి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భక్తులకు దర్శనం ఏర్పాట్లు, మంచినీటిసరఫరా, పాతాళగంగలో పుణ్యస్నానాలకు ఏర్పాట్లు, భక్తులు తలనీలాలు సమర్పించేందుకు చేయాల్సినఏర్పాట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వైద్యఆరోగ్యసేవలు, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్యం ఏర్పాట్లు మొదలైన అంశాల గురించి చర్చించడం జరిగింది. సమావేశ ప్రారంభంలో కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు సంబంధించి దేవస్థానం చేపట్టిన ఆయా ఏర్పాట్లను వివరించారు. తరువాత ఉత్సవాల ప్రత్యేక అధికారి శ్రీఎస్. ఎస్. చంద్రశేఖర ఆజాద్ మాట్లాడుతూ ఉత్సవాలలోఆయా కైంకర్యాల నిర్వహణలో సమయపాలన పాటించాలన్నారు. భక్తుల రద్దీకి తగినట్లుగా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి కొరత మంచినీటి సరఫరా ఉండాలన్నారు. కాలిబాట మార్గములో మంచినీటిసరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తుల కాలిబాట మార్గంలోని హాటకేశ్వరం వద్ద భక్తులు స్నానాలాచరించేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేయాలన్నారు. హాటకేశ్వరం వద్ద జల్లుస్నానానికి ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల ప్రారంభంకంటే ముందస్తుగానే భక్తులు కాలిబాటమార్గంలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతుందని చెబుతూ ఉత్సవాల ముందురోజుల నుంచే కైలాసద్వారంలో దేవస్థానం నుంచి అన్నప్రసాదవితరణ ఏర్పాటు ఉండాలన్నారు. పాతాళగంగలో భక్తులుపుణ్యస్నానాలు చేసేందుకు ఆయా ఏర్పాట్లన్ని పకడ్బందీగా ఉండాలన్నారు. . పాతాళగంగ స్నానఘట్టాల ఎగువ ప్రాంతంలో కూడా జల్లు స్నానాలకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. దర్శనఏర్పాట్ల గురించి చర్చిస్తూ భక్తులు క్యూలైన్లలో అధికసమయం వేచివుండకుండా ఉండేవిధంగా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. క్యూకాంప్లెక్స్లో వేచివుండే భక్తులకు మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు క్రమం తప్పకుండా అందిస్తుండాలన్నారు.



# క్రీడల్లో నేర్చుకునే పోరాట స్ఫూర్తి ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో ఉపయోగపడుతుంది పోలీసు క్రీడాకారులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలి: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్



పల్లె వెలుగు ఫిబ్రవరి 03 బ్యూరో ఇటీవల కరీంనగర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ మూడవ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 లో రాచకొండ కమీషనరేట్ తరపున పాల్గొని పలు విభాగాల్లో బహుమతులు గెలుచుకున్న రాచకొండ అధికారులు మరియు సిబ్బందికి సోమవారం నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో మొత్తం 56 వ్యక్తిగత పతకాలతో పాటు ఉమెన్స్ కబడ్డీలో బంగారు పతకం, మెన్స్ కబడ్డీలో రజత పతకం రాచకొండ పోలీసులు సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ముఖ్య భాగం అని, వివిధ రకాల మానసిక శారీరక ఒత్తిడులను అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ తరపున రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించడం ఎంతో అభినందనీయం అని పేర్కొన్నారు. పతకాలు గెలవడం ఓడిపోవడం అనేది ముఖ్యం కాదని, పోరాడడమే గొప్ప విషయం అన్నారు. అయితే క్రీడలతో పాటు ఉద్యోగ బాధ్యతల నిర్వహణకి ప్రతి ఒక్కరు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి అహర్నిశలు క ృషి చేయాలని కమిషనర్ అందరికీ సూచించారు. రాచకొండ కమిషనరేట్ పోలీస్ సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి స్పోర్ట్స్ మీట్ లలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సాహం ఇస్తున్నామని పేర్కొన్నారు. క్రీడా పోటీల ద్వారా వివిధ రకాల పోలీస్ విభాగాల మధ్య సుహ ృదావే వాతావరణం మరియు సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడా పోటీలో పాల్గొనడం ద్వారా సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉందని కమిషనర్ పేర్కొన్నారు. పోలీసులు వివిధ క్రీడల్లో తమకున్న ప్రత్యేక ప్రతిభను ఇటువంటి పోటీల్లో పాల్గొని ప్రదర్శించాలని దాంతోపాటు ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో కూడా అదే అంకితభావాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహా రెడ్డి, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యామ్, ఎస్ఓటీ యాడిల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కొమురం భీం విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బడేనాగజ్యోతి







## ములుగు జిల్లా -జడ్పీ చైర్మన్

ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 3 పల్లె వెలుగు ఆనాడు అనేక జాతులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో జాతులు, మనుషులు వారి హక్కుల కోసం బ్రిటిష్ వాళ్లతో కొమురం భీం చేసిన పోరాటం దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఆదివాసీ హక్కుల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. తమ దేవుడిని ప్రతి రోజు చూడాలనే తపన, ఆలోచనతో గిరిజనులు కన్నాయిగూడెంలో కొమురంభీం ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయమన్నారు. గొప్ప యోధుడిగా కీర్తిఘడించిన కొమురంభీం పేరు లేకుండా తెలంగాణ ఉద్యమం ముందుకు నడువలేదని అన్నారు. కొమురంభీం, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్ధించారని ఆయన గుర్తు చేశారు. కొమురంభీం ఉద్యమ స్ఫూర్తిని ఏనాడు మరిచిపో లేనిదని, ఆయన స్ఫూర్తి మనకు భవిష్యత్ తరాలకు ముందు చూపుగా నిలుస్తుందని, దశ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. మహనీయుడి విగ్రహావి ష్కరణలో పాల్గొనడం తన అద ృష్టమని అనే అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య,పార్టీ శ్రేణులు,కావేరి చిన్ని క ృష? , ,మాజీ ఉపధ్యక్షులు చినుముల రాంబాబు, ఆలాం రాంబాబు, ఆలాం ప్రభాకర్, సునార్కని సుధాకర్, దుర్గం నారాయణ, కావిరి సంతోష్, మావూరుగారి వెంకటయ్య, ఈసం రామ్మూర్తి, మాధరి రామయ్య, పుర్రి స్వరూప, విజయ, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సంక్లిష్టమైన కేసుల దర్యాప్తులో రాచకొండ ఐటీ సెల్ ముఖ్యపాత్ర



## సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణలో ఐటీ సెల్ పాత్ర అభినందనీయం

పల్లె వెలుగు 03: బ్యూరో రాచకొండ కమిషనరేట్ ఐటి సెల్ విభాగ అధికారులు మరియు సిబ్బందితో సోమవారం కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటీ సెల్ యొక్క సోషల్ మీడియా, సిసిటిఎన్ఎస్, కోర్ టీమ్, సిఇఐఆర్, ప్రజావాణి ఫిర్యాదుల వంటి పలు విభాగాల పనితీరును, ఫలితాల ప్రగతిని కూలంకషంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో నమోదైన పలు ప్రాధాన్యమైన మరియు సంక్లిష్టమైన కేసుల దర్యాప్తులో రాచకొండ ఐటీ సెల్ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని అభినందించారు. హత్య కేసులు, ప్రాపర్టీ నేరాలు, చైన్ స్నాచింగ్, వాహన దొంగతనాలు, మొబైల్ దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల వంటి పలు సంక్లిష్టమైన కేసులను త్వరితగతిన ఛేదించడంలో సాంకేతికపరమైన తోడ్పాటు అందిస్తూ ఐటీ సెల్ బ ృందం క ృషి చేస్తోందని కమిషనర్ ప్రశంసించారు. రాచకొండ ఐటీ సెల్ య్నెక్క సమర్థవంతమైన పనితీరు ద్వారా ఎన్నో సంక్లిష్టమైన నేరాల్లో సాంకేతికపరమైన సాక్ష్యాల సేకరణ ద్వారా అసలైన నిందితులను వీలైనంత తక్కువ సమయంలోనే పట్టుకోవడం సాధ్యమైందని, నేరస్తులకు ఖచ్చితమైన, కఠినమైన శిక్షలు పడడం జరుగుతోందని పేర్కొన్నారు.

కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న దొంగతనాలు, దోపిడీలు, రోడ్డు ప్రమాదాలు, స్త్రీలు మరియు పిల్లల అపహరణ వంటి ఎన్నో కేసులలో బలమైన సాక్ష్యాధారాలను ప్రతీ ఏరియాలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు అందిస్తున్నాయని సీపీ ప్రశంసించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, ఇప్పటికే అమర్చిన కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. నేరుగా పోలీస్ స్టేషన్కు రాలేని మరియు అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్న బాధితులు ఉపయోగించుకునే సోషల్ మీడియా విభాగం మరింత వేగంగా స్పందించాలని సూచించారు. నేర శాతాన్ని తగ్గించడానికి రాచకొండ పోలీసులు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను సామాజిక మాధ్యమాల్లో మరింతగా ప్రచారం చేయాలని, కళాశాలల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు తగ్గేలా ఎప్పటికప్పుడు వారితో సమన్వయం చేస్తూ పని చేయాలని, కేసుల దర్యాప్తులో వారికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందించాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో నేర నియంత్రణకు మరియు కేసుల వేగవంతమైన దర్యాప్తులో ఎంతో ముఖ్యమైన ఐటీ సెల్ విభాగాన్ని సాంకేతికపరంగా మరింత బలోపేతం చేయడానికి అవసరమైన తోడ్పాటు, మరియు సిబ్బందికి ప్రోత్సాహాన్ని తప్పక అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఐటీ సెల్ విభాగంలోని ప్రతి ఒక్కరూ మరింతగా తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపెరుచుకోవాలని, నూతన సాంకేతిక వనరులను ఉపయోగించుకుని కేసుల దర్యాప్తును సులభతరం చేయాలని ఈ సందరరేగా కమిషనర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఐటీ సెల్ ఏసిపి నరేందర్ గౌడ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# స్ఫూర్తిని పెంపొందించిన పోలీస్ క్రీడాకారులు -డీఐజీ చౌహాన్

పల్లె వెలుగు ఫిబ్రవరి నాగర్ కర్నూల్ 03,బ్యూరో ,మహబూబ్ నగర్:లి గత నెలలో కరీంనగర్ లో జరిగిన 3 వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో జోగులాంబ జోన్ చెందిన పోలీస్ క్రీడాకారులు సాధించిన 22 పతకాలతో పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచి స్ఫూర్తి ని పెంపొందించిందని జోగులాంబ జోన్-7 డిఐజీ ఎల్ఎస్ చౌహాన్ అన్నారు.ఈ సందరాన్నీ పురస్కరించుకుని జిల్లా పోలీస్ కవాతు మైదానంలో సోమవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన జిల్లా ఎస్పీ జానకి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు.గత నెల 28 నుండి ఫిబ్రవరి 1 వరకు కరీంనగర్ లో జరిగిన పోలీస్ క్రీడా సమారోహం లో జోగులాంబ జోన్ కు చెందిన పోలీస్ క్రీడాకారులు తమ ప్రతిభతో 8 స్వర?ం,4 రజిత,12 కాంస్య పతాకాలు సాధించారని ఆయన అభినందించారు.క్రీడలు,శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని,క్రీడా స్ఫూర్తి పోలీస్ అధికారుల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు సహాయపడుతుందన్నారు.క్రీడాకారులు తమ క ృషి పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని అన్నారు.జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ క్రీడాకారులు తెచ్చిన పతాకాలతో ఉమ్మడి జిల్లా పోలీస్ శాఖకు ఎంతో వన్నె తెచ్చారని అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రాములు,సురేష్ కుమార్,నారాయణపేట అదనపు ఎస్పీ రియాజ్,ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,ఆర్ఐ లు క ృష?య్య,నగేష్,రవి,తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎస్ఐ ల బదిలీలు,ఏఎస్ లకు పదోన్నతులు...** జోగులాంబ జోన్-7 పోలీస్ శాఖలో 5 గురు ఎస్ఐ లను బదిలీ చేస్తూ,3 గురు ఏఎస్ఐ నుండి ఎస్ఐ లు పదోన్నతులను కల్పిస్తూ జోగులాంబ జోన్-7 డిఐజీ ఎల్ఎస్ చౌహాన్ సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు.గద్వాల డిసిఆర్బీ ఎస్ఐ పి.శ్రీనివాసరావును అయిజ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా,అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఎం.విజయ్ భాస్కర్ ను వనపర్తి వీఆర్ కు, మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ పీఎస్ లో పనిచేస్తున్న ఎస్ఐ కె.తిరుపాజి ని మహబూబ్ నగర్ వీఆర్ కు,అక్కడ వీఆర్ లో ఉన్న ఎస్ఐ ఎ.పర్వతాలును నాగర్ కర్నూల్ వీఆర్ కు,అక్కడ వీఆర్ లో ఉన్న ఎస్ఐ లెనిన్ ను బాలానగర్ కు బదిలీ చేశారు.అలాగే నాగర్ కర్నూల్ లో ఏఎస్ఐ గా ఉన్న లయక్ అలి ని గద్వాల్ ఎస్ గా,మహబూబ్ నగర్ లోని ఏఎస్ఐ గా ఉన్న అజం అలీ ని నాగర్ కర్నూల్ ఎస్ఐ గా, నారాయణపేట లోని ఏఎస్ఐ పనిచేస్తున్న భువనయ్య ను నాగర్ కర్నూల్ ఎస్ఐ లు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.



